విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 232 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 22 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 232 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 22 SUNDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ప్రజలు మెచ్చేలా చంద్రన్న వందరోజుల పాలన

- గత ఐదేళ్లలో దుర్మార్గ ప్రభుత్వం రాజ్యమేలింది
- యనమదలలో రూ.3 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణం
- యనమదల సభలో మంత్రి గొట్టిపాటి,ఎమ్మెల్యే ఏలూరి
- ప్రజా సంక్షేమానికి పెద్దపీట కలెక్టర్ వెంకటమురళి



రాయల్ జర్నలిజం,పర్చూరు, సెప్టెంబర్ 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత ఐదేళ్లు అంధకారంలో అంధకారంలో మగ్గిందని, గాడి తప్పిన ప్రభుత్వ పాలనను వంద రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెట్టి ప్రజలందరూ మెచ్చేలా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావులు అన్నారు. ప్రజా కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో సభ నిర్వహించారు. తొలుత సుమారు మూడు కోట్లతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి, లక్షలాది రూపాయల సిసి రోడ్లు డ్రైన్లకు జిల్లా కలెక్టర్ వెంకట మురళితో కలిసి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ వంద రోజుల్లోనే రాష్ట్రం ప్రగతి బాట పట్టిందన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన సాగిస్తామన్నారు. యద్దనపూడి మండలం, యనమదల గ్రామ శివారులో 33/11 కెవి సబ్ స్టేషన్ కూటమి ప్రభుత్వంలో మొట్టమొదటి సబ్ స్టేషన్ అని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు వలన రైతులకు నాణ్యమైన విద్యుత్ లభ్యమౌతుందని తెలిపారు. రాబోయే రెండు మూడు నెలల్లో రైతులకు వ్యవసాయం నిమిత్తం నాలుగు వేల విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు వివరించారు.

**కక్ష రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్... ఎమ్మెల్యే ఏలూరి**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో సామాన్యుడు నుంచి బడా వ్యాపారుల వరకు కంటి పై కునుకు లేకుండా చేశారన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అందరం కలిసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మండలంలోని 10 గ్రామాల్లో విద్యుత్ లోవోల్టేజి సమస్య ఉందని తెలిపారు. త్రీఫేస్ కరెంట్ లేకపోవడంతో నివాస గృహాల్లో కూడ లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, మంత్రి గొట్టిపాటి సహకారంతో సమస్యలన్నిటిని పరిష్కరించేలా ప్రణాళికలు రచించామన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అన్ని గ్రామాలలో సిసి రోడ్లు డ్రైన్లు నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.

**గ్రామాల అభివృద్ధికి పెద్దపీట:జిల్లా కలెక్టర్**

కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అభివృద్ధే లక్ష్యంగా పక్కా ప్రణాళికలతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో దశలవారీగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తుందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. ఇటీవల కురిసిన భారీ తుఫానును అక్కా ప్రణాళికలతో అడ్డుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరదల సమయంలో చూపిన చొరవ తీసుకుని మరువలేనిదన్నారు.

**ఎమ్మెల్యే ఏలూరికి మంత్రి ప్రశంసల జల్లు...**

పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశంసల జల్లు కురిపించారు. మంత్రులుగా ఎమ్మెల్యేలుగా మేము జనానికి ఏమి చేయాలని, గ్రామాలను ఎలా అభివృద్ధి చేయాలి... రోడ్లు ఎలా నిర్మించాలి సమస్యలను ఎలా అధిగమించాలని ఆలోచిస్తుంటామని... కానీ ఎమ్మెల్యే ఏలూరి అందరికంటే వినూత్నంగా ఆలోచిస్తూ చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు ఎలా కల్పించాలి... క్లస్టర్ల విధానంతో గ్రామాల్లో సమస్యలు ఎలా అధిగమించాలి.... వినూత్నంగా కొత్త రకం ఆలోచనలతో సాంబశివరావు కు సాంబశివరావు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గత ప్రభుత్వం 150 మందితో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఉపయోగపడకుండా కొవ్వు పట్టి ప్రతిపక్ష శాసనసభ్యులపై దాడులు చేయించడం తప్ప చేసిందేమీ లేదన్నారు. 18 మంది ఎమ్మెల్యేలు అధినేత చంద్రబాబు నాయుడుకి అండగా ఉంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించి, వైసిపి ఆగడాలని ఎదుర్కొన్నామన్నారు.

**ఘన స్వాగతం...**

యనమదల గ్రామంలో మంత్రి గొట్టిపాటి,ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ పూల వర్షం కురిపించారు. పెద్ద ఎత్తున మహిళలు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే ఏలూరి జిల్లా కలెక్టర్ వెంకట మురళిలు అన్నప్రాసన వేడుక నిర్వహించారు. చిన్నారులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి, ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీవో కృష్ణకుమారి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు, , సింగ్ చంద్రశేఖర్, భద్రయ్య, రమేషు, అప్పారావు మక్కిన రాంబాబు, బండారుపల్లి శ్రీనివాసరావు, రాంబాబు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, విక్రమ్ , పెద్దబ్బాయి, వెంకట్రావు, వీరాంజనేయులు, అంకమ్మ ,గొట్టిపాటి రాంబాబు, కనపర్తి నాగేశ్వరరావు, తారక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కిలారి రోశయ్య భేటీ



అమరావతి: ఇటీవల వైకాపాకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య జనసేన పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో అధినేత పవన్ కల్యాణ్‌తో ఆయన భేటీ అయ్యారు.ఆదివారం ఆయన జనసేన పార్టీలో చేరనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆయనతోపాటు వియ్యంకుడు రవిశంకర్ కూడా జనసేన గూటికి చేరనున్నారు. 2019 ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గం నుంచి గెలుపొందిన రోశయ్య.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి పరాజయం పాలయ్యారు.

## ఆ మూడు కుటుంబాలే జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపించాయి: అమిత్ షా



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.జమ్మూలో మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) హింసను ప్రేరేపించాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల( కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు.''1990ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బుల్లెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారు" అని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు.కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. "గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయి" అని షా అన్నారు.జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు.జమ్మూకశ్మీర్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోదీ పిలుపునిచ్చారు.

## రాహుల్ గాంధీపై కర్ణాటకలో ఎఫ్ఐఆర్ నమోదు..!



బెంగళూరు: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇటీవల అమెరికా పర్యటనలో ఒక వర్గానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో కర్ణాటకలోని భాజపా నేతలు రాహుల్ గాంధీపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బెంగళూరులోని హై గ్రౌండ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది.' కొన్ని వర్గాలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలతో పాటు రిజర్వేషన్లను తొలగిస్తామంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రతిపక్ష నాయకుడు విభజన వ్యాఖ్యలు పలువురిని ఆందోళన కలిగించాయి' అని భాజపా ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భాజపా అధికారంలో ఉండగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు తొలిగించే కుట్రలో రాహుల్ విజయం సాధించలేరని విమర్శించారు.ఇటీవల అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ డీసీ శివార్లలోని హెండన్‌లో జరిగిన కార్యక్రమంలో రాహుల్ భారతీయ అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. కొన్ని అంశాలపై భారత్‌లో ఘర్షణ్గలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకూ ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. అదేవిధంగా భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదన్నారు. అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు రద్దుపై తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా తప్పుపట్టింది.

## గండ్ల పూడికతీత పనులు నాణ్యంగా చేపట్టాలి : మంత్రి నిమ్మల



అమరావతి : ఏపీలో అకాల వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న కాలువలు, డ్రైనేజీలు, చెరువులకు పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఇరిగేషన్ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావులతో కలిసి తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల కలెక్టర్లు రాష్ట్రంలోని జలవనరుల శాఖ సీఈ, ఎస్ఈ, ఈఈలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద నష్టం, గండ్లు పూడిక పనులపై జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈ, ఈఈలతో అత్యవసర సమావేశంలో చర్చించారు.గట్లకు ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో గుర్తించి వాటిని వెంటనే పూడ్చాలని మంత్రి అధికారులను ఆదేశించారు. క్షేత్రసాయిలో పర్యటించి గుర్తించిన గండ్లకు కలెక్టర్ స్థాయిలోనే అనుమతులు ఇచ్చి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆఖరి ఎకరం వరకూ రైతులకు సాగునీటి సరఫరాలో ఇబ్బందిరాకుండా చూడాలన్నారు. గోదావరి డెల్టా సిస్టమ్‌లో ప్రధానంగా ఏలేరు, అమ్మిలేరు, ఎర్ర కాలువ, బుడమేరు, కొల్లేరుకు సంబంధించి గండ్లతోపాటు ఆక్రమణలనూ గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కృష్ణా డెల్టా సిస్టమ్‌లో ఏలూరు, బందరు, బుడమేరుతోపాటు గూడూరు ఛానెల్ గండ్లతో పోల్చడంతోపాటు బకింగ్ హాం కెనాల్ శివారు ప్రాంతం వరకు నీరు అందాలని సూచించారు. నాగార్జునసాగర్ కుడి కాలువ, ఎడమ కాలువ కింద ఉన్న కాలువలు, చెరువుల గండ్లను పూడ్చాలన్నారు. గండ్ల పూడికతీతకు సంబంధించి చేపట్టిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## గత ప్రభుత్వ నిర్ణయాలతో రాష్ట్రంతో పాటు దేశానికి చెడ్డపేరు



అమరావతి: 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత ఐదేళ్లుగా పరిశ్రమల రంగం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని, తమ ప్రభుత్వం పరిశ్రమలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలకు మధ్య సంప్రదింపులకు ఫోరం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, వారం రోజుల్లోగా దీనికి సంబంధించి ఉత్తర్వులు విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వాలు మారినా పాలన అలాగే ఉండాలని, పీపీఏలు రద్దు చేయటం వల్ల రాష్ట్రంతో పాటు దేశం కూడా నష్టపోయిందన్నారు. వైకాపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా దేశానికి చెడ్డపేరు వచ్చిందన్నారు."పదే పదే ప్రభుత్వ నిర్ణయాలు మార్చేయకుండా ఓ చట్టం తీసుకురావాలని కేంద్రంతో మాట్లాడుతాం. త్వరలోనే ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా పరిశ్రమలకు ఆహ్వానం పలుకుతాం. గత ప్రభుత్వం మాదిరిగా రహస్య జీవోలు ఇవ్వటం లేదు, ప్రతి అంశాన్ని ప్రజలముందు ఉంచుతున్నాం. హౌస్ అరెస్టులు, గేట్లకు తాళ్లు కట్టే ప్రభుత్వం మాది కాదు. పరదాలు కట్టుకుని తిరిగే సీఎం కాదు చంద్రబాబు. లడ్డూ ప్రసాదంలో అపవిత్ర పదార్థాలు కలిపిన వ్యవహారంలో మా సవాలును వైకాపా నేతలు ఎందుకు స్వీకరించలేదు. 24 గంటల పాటు తిరుపతిలోనే ఉన్నా.. చర్చకు ఎందుకు రాలేకపోయారో వాళ్లే చెప్పాలి" అని లోకేశ్ అన్నారు.

## దిల్లీ నూతన సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆతిశీ



దిల్లీ: దిల్లీకి నూతన ముఖ్యమంత్రి వచ్చారు. సీఎంగా ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం రాజ్ నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హాజరయ్యారు.మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ .. సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించడంతో.. తాజాగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వారంతా కేజ్రీవాల్‌ను కలిశారు.దిల్లీ ప్రజలు తనకు నిజాయతీపరుడని సర్టిఫికెట్ ఇచ్చే వరకు ఆ పదవిని చేపట్టబోనని ప్రతినబూనిన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో.. ప్రస్తుతం కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. షీలా దీక్షిత్, సుష్మా స్వరాజ్ తర్వాత దిల్లీ సీఎం పదవి చేపట్టిన మూడో మహిళగా ఘనత సాధించిన ఆతిశీ.. అతి పిన్న వయస్కురాలైన ముఖ్యమంత్రి కావడం మరో విశేషం.దిల్లీలో పుట్టి పెరిగిన ఆతిశీ మార్లేనా సింగ్‌ది ఉన్నత విద్యావంతుల కుటుంబం. 2013లో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆమె.. అంచెలంచెలుగా ఎదిగారు. మనీష్ సిసోదియా విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించి, దిల్లీ ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మార్చడంలో సఫలీకృతురాలయ్యారు. దిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు, ర్యాలీలు చేసిన ఆమె.. దిల్లీ నీటి సంక్షోభం, స్వాతి మాలివాల్ దాడి కేసుల్లోనూ తన గళాన్ని బలంగా వినిపించారు. దిల్లీ కేబినెట్‌లో ఏకైక మహిళామంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఇలా అడుగడుగునా తనదైన రాజకీయ చతురతను ప్రదర్శించిన ఆమె.. దశాబ్ద కాలంలోనే తిరుగులేని లీడర్‌గా ఎదిగారు.

# ఎడిటోరియల్

## ఒకే ఎన్నిక... అనేక కోణాలు!

కొన్నేళ్ళుగా చెబుతూ వస్తున్న 'ఒకే దేశం... ఒకే ఎన్నిక' ప్రతిపాదనపై కేంద్రంలోని అధికార బీజేపీ మరో అడుగు ముందుకు వేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని కమిటీ ఈ ప్రతిపాదనపై ఇచ్చిన నివేదికను ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం బుధవారం లాంఛనంగా ఆమోదం తెలపడంతో రథం కదిలింది. ఈ ప్రతిపాదనపై ఓ బిల్లును రానున్న పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్టు భోగట్టా. దేశంలో లోక్‌సభకూ, అన్ని రాష్ట్రాల శాసనసభలకూ కలిపి ఒకేసారి ఎన్నికలు జరపడానికి ఉద్దేశించిన ఈ సంక్లిష్ట ప్రతిపాదనపై మొదటి నుంచి భిన్నాభిప్రాయాలు ఉన్నందున తాజా పరిణామాలతో మరోమారు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పైగా ఈ ప్రతిపాదనకు పార్లమెంట్‌లో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణలు అవసరం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతిపాదనను కేంద్రంతో పాటు రాష్ట్రాలూ ఆమోదించాల్సి ఉంటుంది. వెరసి, రాజ్యాంగపరంగానూ, ఆచరణలోనూ అనేక అవరోధాలున్న ఈ ప్రతిపాదనపై రాగల నెలల్లో పెద్దయెత్తున రచ్చ రేగడం ఖాయం. నిజానికి, ఏకకాలంలో ఎన్నికలనేవి కొత్త ఏమీ కావు. గతంలో ప్రత్యేకంగా నియమం, చట్టం లాంటివేమీ లేకున్నా, 1951 – 52లో మొదటి జనరల్ ఎలక్షన్స్ నాటి నుంచి మన దేశంలో లోక్ సభ, రాష్ట్రాల శాసనసభల ఎన్నికలు కలిసే జరుగుతుండేవి. అయితే, కాలవ్యవధి పూర్తి కాకుండానే రాష్ట్ర అసెంబ్లీలు రద్దవడం ఎప్పుడైతే మొదలైందో, అప్పుడు 1967 తర్వాత నుంచి కథ మారింది. ఏకకాల ఎన్నికల క్యాలెండర్ మారిపోయింది. పదేళ్ళ క్రితం తొలిసారి అధికారంలోకి వచ్చే ముందే బీజేపీ తన మేనిఫెస్టోలో 'ఒకే దేశం... ఒకే ఎన్నిక'ను లక్ష్యంగా పేర్కొంది. అంతకు ముందు సన్నాయినొక్కులు నొక్కినా, బీజేపీ గద్దెనెక్కాక సహజంగానే భారత ఎన్నికల సంఘం ఈ ఆలోచనను సమర్థించింది. అలాగే, లా కమిషన్లు సైతం 1999లో, 2018లో ఈ ఏకకాలపు ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించాలన్నాయి. 2015 నాటి పార్లమెంటరీ స్థాయీ సంఘం ముందు పలు పార్టీలు ఈ ప్రతిపాదనకు మద్దతు నివ్వగా, కొన్ని పార్టీలు మాత్రం వ్యతిరేకించాయి. భిన్నాభిప్రాయాలున్న దీనిపై ఏకాభిప్రాయ సాధన అవసరమని మొదట్లో చెబుతూ వచ్చిన మోదీ సర్కార్, ఆ సంగతి పక్కనపెట్టి ఇటీవల తన అజెండాను ముందుకు నెట్టే ప్రయత్నం చేయడం గమనార్హం. కోవింద్ కమిటీ వేయడం, ఆ కమిటీ ఈ ఏడాది మార్చిలో నివేదిక సమర్పించడం చకచకా జరిగాయి. తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు, ఆ వెంటనే రెండో దశలో 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు – ఇలా రెండు దశలుగా 2029 నుంచి 'ఒకే ఎన్నిక' ప్రతిపాదనను అమలు చేయవచ్చని కమిటీ సిఫార్సు చేసింది. ఇప్పుడు కమిటీ నివేదికను క్యాబినెట్ ఆమోదించి, పార్లమెంట్‌లో చట్టం చేయడానికి సిద్ధమవుతోంది. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్రానికి రూ. 4 వేల కోట్లు ఖర్చవుతుందని లెక్క. ఆ యా రాష్ట్రాల పరిమాణాన్ని బట్టి అసెంబ్లీ ఎన్నికలకు అయ్యే ఖర్చు వేరు. ఈ ప్రభుత్వ అధికారిక ఖర్చు కాక, వివిధ పార్టీలు, అభ్యర్థులు చేసే ఖర్చు అనేక రెట్లు. ఏక కాలపు ఎన్నికల వల్ల ఖర్చులు తగ్గుతాయనీ, తరచూ ఎన్నికలతో పాలన కుంటుపడుతున్నందున దాన్ని నివారించవచ్చనీ, ఒకేసారి ఎన్నికలతో ఓటింగ్ శాతం హెచ్చవుతుందనీ సమర్థకుల వాదన. అయితే, ఏకకాలపు ఎన్నికల కోసం పలు రాష్ట్ర అసెంబ్లీలను ముందుగానే రద్దు చేయాల్సి వస్తుంది. రేపు పొద్దున ఒకేసారి ఎన్నికలు పెట్టినా... ఒకవేళ ఎక్కడైనా రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి మధ్యంతర ఎన్నికలు వస్తే, కేవలం మిగిలిన కాలవ్యవధికే ఎన్నికల ద్వారా కొత్త ప్రభుత్వాన్ని ఎన్ను కోవాలట. ఇలాంటి ప్రతిపాదనలు వట్టి అర్థరహితం. పైగా, ఇది మరింత ఖర్చుకు దారి తీయడమే కాక, అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం. అలాగే ఏకకాలపు ఎన్నికల వల్ల స్థానిక, ప్రాంతీయ అంశాలు పక్కకుపోయి, జాతీయ అంశాలదే పైచేయి అవుతుందనీ, చివరకు స్థానిక, చిన్నపార్టీలు కనుమరుగై పోతాయనీ భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల ఏకకాలంలో హర్యానా, జమ్మూ– కశ్మీర్, మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు చేయలేమని చేతులెత్తేసిన ఎన్నికల సంఘం రేపు దేశమంతటా ఒకేసారి ఎన్నికలు ఎలా చేయగలుగుతుంది? కొన్ని కోట్ల ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, వేల సంఖ్యలో భద్రతా సిబ్బందిని ఏకకాలంలో సమకూర్చుకోవడం సాధ్యమా? దానికయ్యే ఖర్చుతో పోలిస్తే, 'ఒకే ఎన్నిక' వల్ల ఆదా అయ్యేది ఏపాటి? అసలింతకీ కేంద్రంలోని కమలనాథులు ఇప్పుడీ పనిని ఎందుకు భుజాన వేసుకున్నట్టు? అధికార పక్షం సొంత మెజారిటీ ఉన్నప్పుడు ఇట్టే చేయగల పనిని మిత్రపక్షాలపై ఆధారపడిన ప్రభుత్వ హయాంలో తలకెత్తుకున్నదేమిటి? 2015 నాటి ఓ సర్వే ప్రకారం... ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 77 శాతం ఓటర్లు రెండింటా ఒకే పార్టీకి ఓటు వేస్తారట. అదే గనక ఆరు నెలల విరామం తర్వాత జరిగితే 61 శాతం మందే ఒకే పార్టీకి ఓటు వేస్తారట. దేశమంతటా 'డబుల్ ఇంజన్ సర్కార్'కై తహతహలాడుతున్న బీజేపీ ఓటర్ల తాలూకు ఈ ఏకకాలపు ఎన్నికల మనస్తత్వం కలిసొస్తుందని భావిస్తూ ఉండవచ్చు. కానీ, వైవిధ్యానికి నెలవైన సమాఖ్య వ్యవస్థలో కృత్రిమంగా ఏకకేంద్రక స్వభావాన్ని జొప్పించడమే ఇదంతా అని విమర్శ. ఎవరి రాజకీయ, సైద్ధాంతిక వైఖరులు ఏమైనా అనేక అంశాలపై ప్రభావం చూపే ఈ ప్రతిపాదనకు తొందరపడితే సరిపోదు. కాగితంపై అందంగా కనిపించే ఆలోచనకు సైతం ఆచరణలో ఉండే ఇబ్బందులను గమనించాలి. వ్యతిరేకుల వాదన వినాలి. సహేతుకమైన వారి సందేహాల్ని తీర్చాలి. లేదంటే ప్రజాస్వామ్యానికే అర్థం లేదు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం



- రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు
- ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ
- వందరోజుల పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు

రాయల్ జర్నలిజం,సంబేపల్లి, సెప్టెంబర్ 21:-ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం – ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాకుండా సాధ్యం కానివి కూడా అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో భాగంగా పేద ప్రజలందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన 100% పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఉదయం 5-30 గంటలకంతా పెన్షన్ పంపిణీ దారులు క్షేత్రస్థాయిలో ఉండి 6 గంటలకు పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు ఇవ్వడంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో వాలంటీర్లకు నెలకు 5000 జీతం ఇచ్చి వారిని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుని వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు నేడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రూ. 5కే ఉదయం ఇడ్లీ/పూరి/ఉప్మా/పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్‌లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇవ్వడం జరుగుతుందన్నారు. గత 100 సంవత్సరాలలో ఎప్పుడు రాని వరదలు వచ్చి విజయవాడలో ప్రజలు నీటమున ఇవ్వడం జరిగిందని దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 12 రోజులపాటు బస్సులోనే ఉండి వరద బాధితులకు భోజనం, నీళ్లు మాత్రలు వంటి అన్ని వసతులు ఏర్పాటు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం డ్యాం నిర్మాణానికి కేంద్రం నుంచి 12,500 కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసేందుకు విశేష కృషి చేస్తున్నారన్నారు. పోలవరం డ్యాం పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు పుష్కలంగా నీరు అందే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా నిర్మిస్తే, గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ అమరావతి నిర్మాణాన్ని తుంగలోకి తొక్కేసిందన్నారు. నేడు ముఖ్యమంత్రి వర్యులు 15 వేల కోట్ల రూపాయలతో అమరావతిని అద్భుతంగా నిర్మించేందుకు ముందుకు వెళుతున్నారు. గతంలో ప్రజలు నాసిరక మద్యం తాగి అనారోగ్యానికి గురి అయ్యే వారని నేడు మన ముఖ్యమంత్రి అక్టోబర్ 1వ తేదీ నుంచి నాణ్యమైన మద్యం విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రాయచోటి నియోజకవర్గం కూడా తమ వంతు బాధ్యతగా రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు ఇందుకు ప్రజలందరూ సహకరించి ముందుకు రావాలన్నారు. అనంతరం మంత్రివర్యులు ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి,(ఆర్డీవోను తీవ్రంగా దూషించిన)హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యం.ఈఓ రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో గురజాడ జయంతి

బి.కొత్తకోట (కురబలకోట) రాయల్ జర్నలిజం:-గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా, బి. కొత్తకోట మండల వనరుల కేంద్రంలో మండల విద్య శాఖఅధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గురించి కొనియాడారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ ,తిండి ఉంటే కండ కలదోయ్ కండ కలవాడే మనిశోయ్, ఉసురోమని మనుషులుంటే దేశమేగితే బాగుపడునోయి, దేశస్థులంతా చట్ట పట్టాలు పట్టుకొని నడవవలనోయి, జాతులన్నీ అన్నదమ్ముల వలె మెలగవలెనోయ్. అని ఆయన చెప్పిన అమృత వాఖ్యాలను విద్యార్థులకు తెలియజేస్తూ, భరతమాత బిడ్డలు కలిసిమెలిసి జీవిస్తూ అభివృద్ధి సాధించాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి రెడ్డి శేఖర్, భీమేశ్వర చారి, ఉపాధ్యాయులు నాగరాజు,సి ఆర్ పి శ్రీనివాసులు,ఆఫీస్ స్టాఫ్ నరసింహులు, ఆది, వుబేదుల్లా,రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వపాలనకు 100 రోజులు




రాయల్ జర్నలిజం (ఒంటిమిట్ట) సెప్టెంబర్ 21: కూటమి ప్రభుత్వపాలనకు 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా నరవకాటిపల్లి గ్రామంలోని అరుంధతికాలనీలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ మాజీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేక్ తినిపించుకున్నారు అలాగే “”’ఇది మంచి ప్రభుత్వం’”” కార్యక్రమం ఏర్పాటు చేసిప్రసంగిచారు చంద్రబాబు పరిపాలన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు బంగారుబాట అని అన్నారు. ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించి వందరోజులు పూర్తి చేసుకోవడం, ఈ వందరోజుల్లో ప్రజలప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు యం. వెంకటయ్య, యం. సుబ్బయ్య, బి. గోవిందు, మహిళా కార్యకర్తలు పి. వెంకటలక్షుమ్మ, యం. జయమ్మ, బి. విజయలక్ష్మి,బి. సుబ్బమ్మ, బి. హేమావతి గ్రామప్రజలు పాల్గొన్నారు.

# చెన్నూరులో శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి విశిష్ట చరిత్ర

### 1920లో శ్రీశ్రీ శ్రీ గోమేదికం చంద్రమౌళి సిద్ధాంతి చేతులు మీదుగా ఆలయ నిర్మాణం

### 95 సంవత్సరాలుగా శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దసరా మహోత్సవాలు



చెన్నూరు, రాయల్ జర్నలిజం, సెప్టెంబర్, 21: కడప నగరానికి 13 కిలోమీటర్లు పినాకిని నది( పెన్నా నది) తీరం సమీపంలో మండల కేంద్రమైన చెన్నూరు పరమట వీధిలో వెలసిన శ్రీశ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయానికి విశిష్ట చరిత్ర కలిగి ఉంది. గ్రామంలో ప్రజలు ఎటువంటి రోగాలు బారిన పడకుండా ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతో దేవాంగ వంశస్థులు లైన శ్రీ శ్రీ శ్రీ గోమేధకం చంద్రమౌళి సిద్ధాంతి . ఆధ్యాత్మికవేత్త. 1920లో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయాన్ని నిర్మించడం జరిగింది. ఆలయాన్ని చూడముచ్చటగా చక్కగా నిర్మించారు. అప్పటినుంచి శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆశీస్సులు తో చెన్నూరు గ్రామం దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారు. చెన్నూరులో దసరా మహోత్సవాలు నిర్వించాలన్న పట్టుదలతో దేవాంగ వంశస్థులు కమిటీగా ఏర్పడి ప్రతి సంవత్సరం దసరా మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గత 95 సంవత్సరాలుగా చెన్నూరులో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దసరా మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. పది రోజులు పాటు జరిగే ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక చొరవ చూపి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తారు. ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క అలంకరణతో భక్తులకు దర్శనమిస్తారు, విజయదశమి రోజున అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహిస్తారు. చెన్నూరులో దసరా మహోత్సవాలు చూసేందుకు చెన్నూరు మండలం నుంచి కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలి వస్తారు.

# నాణ్యమైన ప్రసాదం అందిచండి



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), సెప్టెంబర్ 21:పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డు తయారీలో కలుపుతున్న నెయ్యి లో కల్తీ జరుగుగుతున్నది అని ఎంక్వయిరీ లో తేలింది. గత కొన్ని సంవత్సరాలనుండి జరుగుతున్న అన్యాయానికి నిరసనగా అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామ పంచాయతీ నందు గంగరాయి దగ్గర చింతపర్తి గ్రామ ప్రజలు, పెద్దల సమక్షంలో శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి వారికీ పాలాభిషేకం చేసి తిరుమల లడ్డులో జరుగుతున్న అన్యాయాన్ని ఖండించడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో పెట్రోల్ బంక్ జమీర్, లంకిపల్లి జయ, మహేష్ కాకర్ల, ద్వారకానాధ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జగన్నాధ రెడ్డి, కోటపల్లి బాబు రెడ్డి, ఎస్.ఆర్ శీనా, లంకిపల్లి మధు, గిరి మద్దెల, కువైట్ అది, యర్రగుంట్లబావి సదాశివ రెడ్డి, రామాంజులు, ప్రభు, నాగ, ప్రసాద్, మధు ఆరమడక, యల్లారెడ్డి, సీఎంఆర్, మురళి వాటర్, మురళి కైవారం, ముని, మల్లి దిగుడు శీను, జమ్మలపల్లి అది, నర్సరీ రెడ్డి బాషా, ఈశ్వరా, టీవీఆర్, శీను చెన్నూరి, చెన్నూరి యల్లప్ప, దేవేంద్ర ఆటో, బాల నాయుడు, రాజేష్ రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే షాజహాన్ భాషా సారవతో శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి ఆలయానికి రోడ్డు నిర్మాణం



రామసముద్రం. సెప్టెంబర్ 21 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం చెంబకూరు పంచాయతీ చెంబకూరు మదనపల్లి రోడ్డు నుండి దాదాపు కిలోమీటర్ పైగా మదనపల్లి శాసనసభ సభ్యులు ఎం షాజహాన్ భాష సహకారంతో సిసి రోడ్డు వేసేందుకు పనులు ప్రారంభించారు. హిటాచి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి తొలగిస్తున్నారు. మాజీ మండలా అధ్యక్షుడు కృష్ణంరాజు టేక్ పల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి వెళ్లాయి తప్ప ఒక్కరు కానీ శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి ఆలయానికి రోడ్డు నిర్మించాలని ఆలోచన రాలేదని అన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష ఎమ్మెల్యే అయిన మూడు నెలలకే స్వామివారి అనుగ్రహంతో ఈ రోడ్డు వేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర బట్టర్,మాజీ మండల టిడిపి అధ్యక్షుడు కృష్ణంరాజు,టిడిపి నాయకులు రాజేష్ స్వామి, టేకుపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ జి నాగరాజ, మిట్టపల్లి నాగరాజా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేరు ప్రాజెక్టును సందర్శించిన తంబళ్లపల్లి అసెంబ్లీ టిడిపిఇంచార్జ్ ,కూటమి నాయకులు



బి.కొత్తకోట కురబలకోట రాయల్ జర్నలిజం:- తంబళ్లపల్లి నియోజకవర్గం జుంజర పెంట గ్రామం వద్ద ఉన్న పెద్దేరు ప్రాజెక్టును తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి. కూటమి నాయకులు శనివారం సందర్శించి ప్రాజెక్టు పరిసరాలను నీటి కాలువలను ప్రాజెక్టును సందర్శనార్థం వచ్చే ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటుచేసిన పార్కును ప్రాజెక్టు మొరవ నీటి తీవ్రతతో కొట్టుకుపోయిన బ్రిడ్జి ని పరిశీలించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు సక్రమంగా ఉపయోగపడేందుకు సాగునీటి కాలువల పూడికలను పూర్తిస్థాయిలో తీసి అభివృద్ధి చేసేందుకు ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పనులు సత్వరమే చేపట్టేలా చూసి రైతులకు నీరందెందుకు కృషి చేస్తానని అలాగే ఇక్కడ ఉన్న పార్కును టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయించేందుకు కృషి చేస్తానని మొరవ నీటి వల్ల కొట్టుకుపోయిన బ్రిడ్జిని పునర్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ప్రాజెక్టు కింద వ్యవసాయం చేసుకునే రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తంబళ్లపల్లి జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ .టీడీపీ సమన్వయకర్త సీడు మల్లికార్జున నాయుడు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న మైనర్లు

రాయల్ జర్నలిజం,సంబేపల్లి సెప్టెంబర్ 21:–సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లి గ్రామం నందు తిరుమల రాయుడి గుట్ట కాలనీలో గత కొద్ది రోజులుగా దొంగతనాలకు కారకులైన వారిని సంబేపల్లి పోలీస్ వారు అరెస్టు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేయడం జరిగింది. అదే అదునుగా వీరు ఆడిందే ఆట.....పాడిందే పాట.... చందాగా మారిపోయింది.కాలనీ దొంగ..... పట్టణం నుంచి గజదొంగలను పిలిపించి కాలనీలో లబ్ధిదారులు ఉంచుకున్న సిమెంటును ఎలక్ట్రికల్ మోటార్లను కాలనీ దొంగ (పేరు చెప్పకూడదు) దొంగలించి.... రాయచోటి పట్టణం యొక్క గజదొంగల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. జల్సాలకు అలవాటు పడ్డ ఈ దొంగలు అందరూ మైనర్లు కావడం విశేషం. పోలీసులు కూడా పట్టుకుని మైనర్లు అనే సాకుతో మందలించి వదిలివేయడంతో రెచ్చిపోతున్న యువకులు. గతంలో స్థానిక 60 సంవత్సరాల వృద్ధురాలు చెప్పిన కథనం ప్రకారం మేము డబ్బులు బాగా సంపాదిస్తాం ఆంటీ..... నువ్వు రోజు మాతో పడుకుంటే మేము మంచిగా చూసుకుంటాము లేనిచో ఎవరికన్నా చెప్పినచో..... నిన్ను చంపేస్తాం పోలీసులు మమ్మల్ని ఏమీ చేయరు మాకు రాజకీయ పలుకుబడి ఉంది అని ఆమెను బెదిరించినట్టు సమాచారం. ఆమె వరుసకు కోడలైన వివాహితురాలను కూడా బెదిరించి పట్టుకున్న



సమయంలో ఆ కోడలు గారి భర్త వచ్చి పట్టుకొని కట్టేసి కొట్టి స్థానికులకు అప్పజెప్పినట్టు సమాచారం. సదూరు ప్రాంతాల నుంచి యువతులను ఇక్కడికి తీసుకువచ్చి వ్యభిచారం చేపిస్తున్నట్టు సమాచారం.ఇంత జరుగుతున్నా కాలనీలో ఇప్పటికీ సంచరిస్తూ పలువురు ఒంటరి మహిళలను వేధిస్తున్నట్లు స్థానికులు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. స్థానికులు ఫోన్లో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈరోజు సంబేపల్లిలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు కావున బందోబస్తులో భాగంగా పోలీసులు రాలేకపోయారు. స్థానికుల నుంచి యువకులు తప్పించుకొని పోయినట్టు సమాచారం. స్థానిక సీసీ కెమెరాల ద్వారా వీరిని గుర్తించడం జరిగింది.అటుగా వెళుతున్న విలేకరులు కొంతమంది ఫోటోలు తియ్యగా మీకు కూడా గుద్‌లిలి పగులుతాది మా ఫోటోలో తీస్తావా..? నీ అంతు కూడా చూస్తాం ...? మా గురించి ఒకసారి తెలుసుకుని మసులుకు అని హెచ్చరించినట్టు సమాచారం. పదుల సంఖ్యలో కంప్లైంట్ ఇచ్చిన పోలీసులు పట్టించుకోకపోవడంతో స్థానికులు కంప్లైంట్ ఇవ్వడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పోలీసు వారు స్పందించి తక్షణం వీరిపై చర్యలు తీసుకొని.... స్థానికేతరులను రాత్రి సమయాలలో కాలనీలో సంచరిస్తున్న వారిని అరెస్టు చేసి వారిని నిలువరించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లండి: ఎంపీడీఓ హరినారాయన



కురబలకోట రాయల్ జర్నలిజం:–ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని కురబలకోట ఎంపీడీఓ హరినారాయన అన్నారు.ఆయన కురబలకోట మండలం కనసానివారిపల్లి సచివాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న ,మంచి పథకాలు,పనులు,గురించి ప్రజల కు తెలియచేయాలని అధికారులకు ఆయన తెలిపారు.అలాగే ప్రతి ఇంటింటికి స్టిక్కర్ లు అంటించాలని తెలిపారు.కురబలకోట మండల సీనియర్ నాయకుడు జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో రైతులు,ప్రజలు సుఖసంతోషాలతో వుండారని ఆయన తెలిపారు. సచివాలయం లో ఈ కార్యక్రమం చేసినా కూటమి కార్యకర్తలు కలుపుకొని పోవాలని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వై జి సురేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి ఇప్పుడిప్పుడే నెరవేరుస్తున్నారని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న వ్యక్తి ఒక్క చంద్రబాబు నాయుడే అని ఆయన కొనియాడారు. మాజీ ఎంపీటీసీ గడ్డం నరసింహులు మాట్లాడుతూ ఒకేసారి వికలాంగులకు వృద్ధుల కు,వెయ్యి రూపాయలు పెంచిన ఘనత ఒక చంద్రబాబు నాయుడు ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, తుమ్మచెట్ల పల్లి సురేంద్ర,ఎం ఈ ఓ శ్రీనివాసులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఆర్ నరసింహులు,టి నాగరాజు, హరి,ఓబులప్ప, బయ్యరెడ్డి, రమణ,తదితర తెలుగుదేశం కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు



రామసముద్రం సెప్టెంబర్ 21రాయల్ జర్నలిజం: మండల ంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ లోని గ్రామ సచివాలయం నందు పారిశుద్ధ కార్మికులకు గ్రామ సర్పంచ్ రెడ్డప్ప నాయుడు, మట్లవారిపల్లి హై స్కూల్ చైర్మన్ కృష్ణప్ప పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు.తిరుమల రెడ్డిపల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు,సెక్రటరీ బానుమూర్తి జడ్పీ హైస్కూల్ చైర్మన్ కృష్ణప్ప పాఠశాల హెచ్ ఎం మోహన్ నాయక్ అధ్యక్షత నిర్వహించారు. విద్యార్థుల కు స్వచ్ఛత హి సేవా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మనం పరిశుభ్రంగా ఉంటూ మన పరిసరాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రెడ్డెప్పనాయుడు, బానుమూర్తి, కృష్ణప్ప, మోహన్ నాయక్, హరి ప్రసాద్ నాయుడు అమర కార్మికులు అలాగే కార్మికులకు ప్రభుత్వం తరుపున బట్టలు పంపిణీ చేశారు.

# అన్ని వర్గాల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వం

## కమలాపురం ఎమ్మెల్యే .పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

చెన్నూరు, రాయల్ జర్నలిజం,సెప్టెంబర్ 21:సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు అందరికోసం కృషి చేసే ప్రభుత్వం అని కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు . చెన్నూరు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే" అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యంగా రైతుల కోసం పంటలకు సాగునీరు ,గ్రామాలకు త్రాగునీరు, రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు ,నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన ,వంటి విషయాలపై ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని వివరించారు .ఇందులో భాగంగా గాలేరి.నగరి జీ.ఎన్.ఎస్ కాలువ పూర్తి చేస్తే చుట్టూ గ్రామాలు సస్యశ్యామలమవుతాయని పేర్కొన్నారు .అంతేకాకుండా కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాలకు నీటి కొరత ఉండదని అన్నారు. ఈ విషయాలన్నిటిపై ప్రభుత్వం ఇప్పటికే 80శాతంఅంగీకారం తెలిపిందని అభిప్రాయం వ్యక్తం చేశారు . కడప జిల్లాలో యువతకు ఉద్యోగతను కల్పనలో భాగంగా కేంద్రం నుంచి కొప్పర్తి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు 2300 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు .ఇది పూర్తయితే ప్రత్యక్ష ,పరోక్షంగా 7000 మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని వివరించారు. అలాగే తల్లికి వందనం, దీపం కింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కోసం 1400 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు మీ ఆస్తులు మీవే అనే అంశాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంతో ఇంకొకరు మీ ఆస్తులను తాకట్టు పెట్టుకోలేరని వివరించారు. గత సీఎం వలె వరదల నేపథ్యంలో రెడ్ కార్పెట్ పై నడిచేలా కాకుండా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ వరదల విషయంలో పది రోజులు పాటు బురదలో ఉండి ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. భావితరాల భవిష్యత్తుకు ఊతమిచ్చే సీ.ఎం రావడం మనకు ఒక వరం అని అన్నారు .మంత్రులు ,ఎమ్మెల్యేలు ,అధికారులు ,ప్రజాప్రతినిధుల సమన్వయ సహకార భాగస్వామ్యంతో ప్రకృతి విపత్తులో మేమున్నాం అనే మానవత్వాన్ని చాటుకొని ,వరద బాధితులకు ఆసరాగా నిలిచిన ప్రభుత్వమని తెలిపారు. కమలాపురం నియోజకవర్గం లోని ,చెన్నూరు కమలాపురం లలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు . ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇందిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధిని సాధించిన ప్రభుత్వమని కొనియాడారు. అలాగే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కూడా ప్రభుత్వం వలె మంచి ఎమ్మెల్యే అని అందరికీ అందుబాటులో ఉండి ఆయా సమస్యలపై స్పందించడం చెప్పుకోదగ్గ



విషయమని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జీవన్ చంద్రశేఖర్ ,ఈఓఆర్డి. సురేష్ బాబు, ఏపిఎం గంగాధర్ ,ఎంఈఓ గంగిరెడ్డి, ప్రత్యేక అధికారి పరిమళ జ్యోతి ,వ్యవసాయ అధికారి శ్రీదేవి, ట్రాన్స్ కో ఎఇ.రామలింగారెడ్డి ,హౌసింగ్ ఏఈ .మినీల్ కుమార్ ,అన్ని శాఖల అధికారులు ,నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి ,ఇందిరెడ్డి శివారెడ్డి, ఆవుల బసిరెడ్డి.ఆవుల పవన్ కుమర్ రెడ్డి . కొకరాయిపల్లె సుధాకర్ రెడ్డి ,రాంప్రసాద్, కొండపేట సుధాకర్ రెడ్డి,ఉప్పరపల్లి నాయకులు రామకోటిరెడ్డి, రామచంద్రారెడ్డి ,శంకర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,బీసీ నాయకుడు వెంకటసుబ్బయ్య, ఆవుల నాగ సుబ్బారెడ్డి, దామోదర్ ,ఆకుల చలపతి, షబ్బీర్ హుస్సేన్, ఖాజా హుస్సేన్, మన్సూర్ అక్బర్, గోదినా శ్రీనివాసులు, ఆకుల ప్రసాద్ బాబు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం లాంచనంగా ప్రారంభం



రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 100 రోజుల పాలన విజయవంతంగా పూర్తి చేసుకొని ప్రజల మన్ననలను పొందటానికి, మంచి పాలను నిదర్శనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లాంఛనంగా మండల పరిధిలోని బికే పాలెం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు శనివారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయినా సందర్భంగా ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధి పై పనిచేసిన సంక్షేమం, మరింత చేరువుగా ప్రజలకు చేరే విధంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కార్యక్రమంలో మాట్లాడారు. గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రజలు దిమ్మతిరిగే జవాబు ఇవ్వటంతో, వైసీపీ పాలనలో జరిగిన అనేక అవినీతిపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు సైతం సస్పెండ్ కావడం పట్ల నిదర్శనమని అన్నారు. తిరుపతి తిరుమల దేవస్థానంలో లడ్డు ప్రసాదం విషయంలో కూడా ఇంత దుర్మార్గానికి గత ప్రభుత్వం పాల్పడటం దుర్మార్గ చర్య అని, కూటమి ప్రభుత్వం పనులు చేసే ప్రభుత్వమని మంచి ప్రభుత్వమని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలను, రాష్ట్రాన్ని మోసం చేసిన ప్రభుత్వం వైసిపి అని, మన కూటమి ప్రభుత్వం నరేగా పథకం ద్వారా రెండు కోట్ల రూపాయలు మన నియోజకవర్గ అభివృద్ధికి అందించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు నువ్వుల సునీల్ చౌదరి, గడ్డం శ్రీనివాసరావు, మండల తహసీల్దార్ బి వెంకట స్వామి, ఎంపీడీవో బి రామకృష్ణ, మండల ప్రత్యేక అధికారి ప్రేమకుమారి, మండల శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కొవ్వు కలిపిన నెయ్యితో ప్రసాదాల? వైసిపి ప్రభుత్వం నిర్వహణపై హిందూ సంప్రదాయం మంట కలిపిన వైనం

సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్21: పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ జంతువుల కొవ్వుతో అపవిత్రం చేసిన వ్యవహారం హిందూ మనోభావాలు దెబ్బ తిన్నాయని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు దారపునేని రాజనాయుడు శనివారం కమ్మపాలెం గ్రామంలో తన నివాసంలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి తప్పిదాల వల్ల తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందూ దేవాలయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒంటెద్దు పోకడతో నిర్వహిస్తున్నారని హిందూ దేవాలయాలు అంటే ఆయనకు ఎందుకు ఇంత నిర్లక్ష్యమని ఆయన మండిపడ్డారు తిరుమల దేవస్థానం పై ఇంత అపచారమా? కొవ్వు కలిపి నెయ్యితో ప్రసాదాలు చేశారని కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ల్యాబ్ లో బట్టబయలు అయిందని తెలియజేశారు రివర్స్ టెండరింగ్ విధానమే శ్రీవారి లడ్డు ప్రసాదాలు నాణ్యత విషయంలో



కొంప ముంచిందని దీని వెనకాల వేల కోట్ల రూపాయలు వైసిపి నాయకులు జేబులోకి పోయిందని దీనిపై సమగ్ర విచారణ చేసి తిరుమల తిరుపతి వెంకన్న భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠినంగా శిక్షించాలని తెలియజేశారు తిరుమల లో దర్శన టికెట్లు రేట్లు పెంచింది వైసిపి ప్రభుత్వం కాదా,? తిరుమల విఐపి దర్శనాలు పేరుతో వైసిపి ప్రజా ప్రతినిధులు చేసిన దారుణాలకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని తిరుమల మాడ వీధుల్లో పందులు తిరగడానికి వైసిపి ప్రభుత్వం కాదా అంటూ ఆయన మండిపడ్డారు తిరుమల టిటిడి బోర్డులో ఎన్నో హిందూ మనోభావాలు దెబ్బ తినే విధంగా బోర్డు నిర్ణయాలు తీసుకున్నారని మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పవిత్రమైన తిరుమలలో డ్రోన్ ఎగరవేసింది మీ ప్రభుత్వ హయాంలో కాదా తిరుమల నిధులు కొన్ని నగర పురపాలక సంఘం కు వాడలేదా అంటూ ఆయన అన్నారు తిరుమల ప్రసాదం కు 50 ఏళ్లుగా నెయ్యి సరఫరా చేసే నందిని మిల్క్ కు ఆపింది మీ ప్రభుత్వ హయాంలో కాదా అంటూ ఆయన అన్నారు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమల పవిత్ర కాపాడేందుకు మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నో రివ్యూ మీటింగ్ లు పెట్టి తిరుమల పవిత్రత కాపాడుతున్నారని మీ బండారాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయని ఆయన అన్నారు

# ఎన్.వి.రమణను చైర్మన్ చేసేందుకు మార్గం సుగుమం

కడప రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 21: తిరుమలలో లడ్డూపై ప్రపంచవ్యాప్తంగా వివాదం నెలకొంది. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ జరిగిందన్న ప్రచారం ప్రపంచవ్యాప్తంగా దుమారం రేపింది.పవిత్రమైన లడ్డూ తయారీలో స్వచ్ఛమైన ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యిని వాడారని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ చైర్మన్ పదవి గత కొంత కాలంగా ఖాళీగా ఉంది. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో వైసీపీ నేత తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. టీటీడీ చైర్మన్ పదవిని భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే టీటీడీపై పలు అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో అత్యంత కీలకమైన, ప్రతిష్ఠాత్మక పదవి కావడం వల్ల ఛైర్మన్ ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. తొలుత ఈ పదవికి నాగబాబును అనుకున్నారు. నాగబాబు పేరును పవన్‌కల్యాణ్ రిఫర్ చేశారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఈ వార్తలు నిజంకావని



తేలడంతో నాగబాబు పేరు పక్కకిపోయింది. ఇక మరోపేరు టీవీ5 చైర్మన్ బి.ఆర్.నాయుడు తెరపైకి వచ్చింది. ఏపీలో కూటమి ప్రభుత్వం రావడానికి టీవీ5 కృషి చేసిన నేపథ్యంలో రిటర్న్‌గిఫ్ట్‌గా బీఆర్‌నాయుడుకు ఆ పదవి ఇస్తారని భావించారు. కానీ తాజాగా మారోపేరు ప్రచారంలోకి వచ్చింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చేసిన జస్టిస్ ఎన్.వి.రమణను నియమించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కీలకమైన ఈ పోస్టుకు ఎన్.వి.రమణ పేరును ఖరారు చేయనున్నారని సమాచారం. ప్రస్తుతం ఎన్.వి.రమణ, బి.ఆర్.నాయుడు పేర్లే వినిపిస్తున్నాయి. ఇందులో ఒకరిని టీటీడీ చైర్మన్‌గాచే చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రాధాన్యత మాత్రం ఎన్.వి.రమణకే ఉన్నట్లు తెలుస్తోంది. వరుస వివాదాల నేపథ్యంలో ఎన్.వి.రమణను నియమించి టీటీడీని గాడిలో పెట్టాలని చంద్రబాబు భావిస్తున్నారట.

# ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించిన సిద్దవటం మండల తెలుగు తమ్ముళ్లు

సిద్దవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 21:సిద్దవటం మండలం పెద్దపల్లె పంచాయితీలోని గాంధీ నగర్లో,నియోజకవర్గ సీనియర్ %ఙూ% నాయకులు,రాజంపేట టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య గారి ఆధ్వర్యంలో 100 రోజుల – %చీఙూ% కూటమి ప్రభుత్వ పాలన గురించి.ఇది మంచి ప్రభుత్వంలిఅని కార్యక్రమం ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించిన మండల తెలుగు తమ్ముళ్లు,పుత్తా రామచంద్రయ్య మాట్లాడుతూ చంద్రన్న – పవనన్న సారథ్యంలో మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని,దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ పథకం ప్రారంభం అవుతుందని తెలిపారు ,అతి త్వరలో మిగతా సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ సింగల్ విండో అధ్యక్షులు సుధా మురళి ,టిడిపి మండల సీనియర్ నాయకులు కాడే చెంచయ్య నాయుడు, నియోజకవర్గ అధికార ప్రతినిధి కడితం రావ్మోహన్



నాయుడు,మండల తెలుగు యువత అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్,సిద్దవటం టిడిపి యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద,,మాధవరం టిడిపి యూనిట్ ఇంచార్జి నాగేంద్ర బాబు, మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణలి, భాకరాపేట మాజీ వార్డ్ సభ్యులు పుత్తా ఎల్లయ్యలి ,భాకరాపేట టిడిపి నేత బాలినేని సుబ్బారాయుడు ,నేకనాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు పల్లె సుబ్బారాయుడు,మాధవరం అవ్వారు రవిశంకర్ ,మాధవరం టిడిపి నేత ఉప్పల రామకృష్ణ, పెద్దపల్లె టిడిపి నేతలు, జజాల శివ శంకర్,రావుల సుబ్బారెడ్డి, అంబరపు ఓబులేష్ నాయుడు ,వెంకటయ్య,యూత్ శివ పేరుసోమల, గాంధీ నగర ప్రజలు గంగుల నరసింహులు,గంగాధర్,సుబ్బయ్య మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారులి

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఈనెల 26 వరకు జిల్లావ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి



- స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ పత్రాన్ని రూపొందించడానికి ఈ పోర్టల్ లో ప్రజల ఆలోచనలు, సూచనలు పొందుపరచాలి
- ప్రజా దర్బార్ కార్యక్రమాలలో పాల్గొనాలి
- గ్రామ సభలు ఏర్పాటు చేయాలి
- అక్టోబర్ 5 లోగా గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధం కావాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 21: ఈనెల 26 వరకు జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ వార్డు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, మండల స్పెషల్ అధికారులు, మండల సర్వేయర్లతో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం మరియు స్వర్ణాంధ్రఏ2047 సాధన కు విజన్ డాక్యుమెంట్ రూపొందించడానికి ఈ పోర్టల్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ తదితరాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన కార్యాచరణ పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈనెల 26 వరకు సచివాలయ పరిధిలోని ప్రతి గ్రామంలో, పట్టణాల్లోని వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా 100 రోజుల్లో ప్రభుత్వం ఏమి సాధించింది ఏ విజయాలు అందుకుంది ఏ విధంగా ముందుకు వెళుతోంది ఆయా రంగాల పట్ల ఆలోచనలు ఏమిటి అన్నవి ప్రజలతో పంచుకోవాలన్నారు. అదే వేదికల్లోనే ప్రజల ఆలోచనలు తీసుకొని వారి అభిప్రాయాలను ఈ పోర్టల్ యు ఆర్ ఎల్ లో ప్రజల సూచనలు సలహాలు అప్లోడ్ చేయించాలి. ఇందుకు సంబంధించిన పాంప్లెట్లు, స్టిక్కర్లు జిల్లా వ్యాప్తంగా పంపడం జరిగింది. వాటిని ప్రతి ఇంటికి తప్పనిసరిగా చేర్చాలి. ఇప్పటికే మండలాలకు చేరిన వాటిని రేపటి నుంచి 26 లోపు ప్రతి ఇంటికి చేర్చాలి.

ప్రజా దర్బార్ కార్యక్రమాలు

గౌరవ మంత్రివర్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు షెడ్యూల్ ప్రకారం ప్రజా దర్బార్ నిర్వహిస్తారు. జిల్లా అంతట గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ఈ గ్రామసభలను నిర్వహించి ఇది మంచి ప్రభుత్వం యొక్క కార్యక్రమాలను వివరించాలి.

స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్

2047కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా, తన పౌరులకు అత్యున్నతమైన నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని సాధన కొరకు స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ పత్రాన్ని రూపొందించడానికి ఈ పోర్టల్ లో ప్రజల ఆలోచనలు, సూచనలు పొందుపరచాలన్నారు. పాంప్లెట్లు, స్టిక్కర్ల లో ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే యుఆర్ఎల్ లింక్ వస్తుంది. దానిని క్లిక్ చేసి పోర్టల్ లో స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ప్రజల ఆలోచనలు సలహాలు సూచనలు అభిప్రాయాలను పూర్తిచేసేలా అవగాహన కల్పించాలి. ఇందులో...

1. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ కోసం విజన్,
2. ఆర్థికాభివృద్ధికి కీలక రంగాలు
3. జీవన ప్రమాణాల పెంపు
4. సుస్థిర మరియు పర్యావరణానుకూలమైన వృద్ధి
5. భవిష్యత్తు నైపుణ్యాలు మరియు ఉద్యోగావకాశాలు
6. పాలన మెరుగుపరచడం
7. మహిళా సాధికారత
8. రైతుల ఆకాంక్షలు
9. బలహీన వర్గాల ఆకాంక్షలు
10. భారతదేశం మరియు ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ నిర్వహించాల్సిన పాత్ర తదితర అంశాలలో ప్రజాభిప్రాయాన్ని తెలపాలి.

2047లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందాలనే విషయంలో అందరి అభిప్రాయాలు తీసుకుంటారు. వివిధ రంగాల్లో ఏవిధంగా అభివృద్ధి చెందాలి ఎంత తలసరి ఆదాయం పొందాలి ఏ జిల్లాలో ఏ ప్రాంతంలో ఏ ఏ అంశాలు అభివృద్ధికి సహకరిస్తాయి వాటికి మనం తీసుకోవాల్సిన చర్యలు, సామాజిక–ఆర్థికాభివృద్ధి, వ్యూహాత్మక ఆర్థిక ప్రాథామ్యాలతో సహా అన్ని అంశాలపైనా దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో అందరూ స్టేక్ హోల్డర్స్, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు నిపుణులు వివిధ వర్గాల వారు అందరితో మాట్లాడి వారి యొక్క ఆలోచనలు సలహాలు సూచనలు ఆ ప్రాంతం యొక్క బలాలు బలహీనతలు తదితరాలను ప్రజల నుండి నేరుగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విధంగా గ్రామ మండల జిల్లా ప్రాంతీయ స్థాయి రాష్ట్రస్థాయిలో చర్చలు జరిగే అందరి ఆలోచనలు సలహాలు సూచనలు ప్రణాళికలు తీసుకొని వీటిని కూలంకషంగా క్రోడీకరించి ఒక ఉత్తమమైన ప్రణాళికతో స్వర్ణాంధ్రఏ2047 విజన్ రూపొందించడానికి ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందన్నారు. ఇందుకు ఏర్పాటు చేసే గ్రామ సభలను విజయవంతం చేయాలి. ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా కృషి చేయాలి. మన భవిష్యత్తు మనం నిర్ణయించుకునే ఒక మంచి అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. అలాగే ఈనెల 27 నుంచి 29 వరకు ప్రతి పాఠశాల కళాశాలల్లో స్వర్ణాంధ్రఏ2047 విజన్ అంశంలో పోటీలు నిర్వహించాలి. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 5 లోగా గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో, డిపిఓ, సర్వే శాఖ ఏడి, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ వార్డు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీలు, మండల స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరుణించని వరుణుడు



రాయల్ జర్నలిజం ,సంబేపల్లి, సెప్టెంబర్ 21:–మండలంలో శనివారం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి వేరుచెనగ వంటను పరిశీలన చేయడం జరిగింది. అన్నమయ్య జిల్లాలో రాయచోటి ఏరియాలో అగ్రికల్చర్ అనేది ప్రాముఖ్యమైన పంటలు వేరుచెనగా వర్రీ మరి సిరి ధాన్యాలు కొన్ని పంటలు ప్రాముఖ్యమైన పంటలు పెడతారు అయితే ఖరీఫ్ సీజను వచ్చిన ఫస్ట్ లోనే రెండు తపాలుగా వర్షాలు పడడంతో రైతులు ఆశకు గుర్రై వేరుశనగ వరి పెట్టడం జరిగింది పెట్టినప్పుడు నుంచి ఇంతవరకు వర్షం పడనదానివలన వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోయింది. ఈ తరుణంలో ఏ మండలాన్ని చూసిన కూడా ఇదే మాదిరిగా పొలాలన్నీ కూడా ఇదే విధంగా ఉన్నాయి. ప్రభుత్వాలు రైతులందరూ కూడా ఈ క్రాప్ చేయించుకోవాలని ఒకవైపున ఆదేశాలు జారీ చేస్తున్నారు. అయితే అగ్రికల్చర్ అధికారులు మాత్రమే చెప్పుకుంటున్నారు గత సంవత్సరంలో కూడా ఇదే విధంగా కరువు తీవ్రమైన కరువుతో రైతులు మరి ఎంతో నష్టపోయారు కరువు మండలాలుగా ప్రకటించిన కూడా రైతుకు ఏ విధమైన న్యాయం జరగలేదు గత ప్రభుత్వం రైతుల పైన ఏమాత్రం కనికరించకుండా సంక్షేమ పథకాలు ఎన్నో పెట్టామని చెప్పుకున్నారే కానీ చేసిందంటూ ఏమీ లేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతుల తరపు నుంచి అగ్రికల్చర్ అధికారుల పైన చర్య తీసుకొని నష్టపరిహారం వచ్చే విధంగా సర్వే పూర్తిగా చేసి ప్రభుత్వాలకు అందజేయాలని కేంద్ర ప్రభుత్వం నుంచి కరువు బృందం పరిశీలన చేసి జిల్లాలో ఎక్కడెక్కడ ఏం నష్టము జరిగిందని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని రైతులకు 90% సబ్సిడీతో విత్తనాలు గాని ఎరువులు కానీ మంజూరు చేసి రైతులను కాపాడక పోతే రైతులు ఆత్మహత్యలకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మేము రైతు సంఘంగా డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికైనా అధికారులు పేపర్లకు చెప్పుకోవడం కాదు పొలాలు పైకి పోయి సర్వే చేసి రైతులకు న్యాయం చేసే విధంగా చేయాలని రైతులు మరియు సంఘంలు డిమాండ్ చేస్తున్నాయి

# ఎస్సై వెంకటసుబ్బయ్య ను కలిసిన టీడీపి నాయకులు



రామసముద్రం సెప్టెంబర్ 21 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల నూతనంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటసుబ్బయ్య ను పెద్దిరెడ్డి , చలపతినాయుడు షాలువతో స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నాయకులు పెద్దిరెడ్డి,చలపతి నాయుడు,కృష్ణప్ప, బాలాజీ, కమ్మవారిపల్లె సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతూ మండలకేంద్రం లోని అంబెడ్కర్ కూడలిలో కొంతమంది వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సులు ఆటోలు ఎక్కువసేపు అంబెడ్కర్ కూడలిలో నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలు చేపట్టాలని ఎస్సై ను కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకుంటానని ఎస్సై వారికి తెలిపారు.

# కల్తీ నెయ్యి ఉపయోగించడం హిందూ ధర్మాన్ని అవమానించడమే



రామసముద్రం. సెప్టెంబర్ 21రాయల్ జర్నలిజం. తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించడం హిందూ ధర్మాన్ని అవమానించడమే కాక చట్టరీత్యా నేరం అందుకు నిరసనగా శనివారం మధ్యాహ్నం 3 గంటలకు చెంబకూరులో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల నెయ్యిలో కల్తీ చేసిన వ్యక్తులును వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజం ఆనంద్ కుమార్ నాయుడు, బిజెపి కృష్ణమూర్తి,శ్రీ నివాస మోదీ, రామూర్తి, రంగాని వెంకటేష్, శీన, రమేష్, గుర్రప్ప, గంగాధర్, టైలర్ మని, వెంకటరమణ, లక్ష్మన్న,మేస్త్రి కిట్టన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు పొడగింపు :డీఈవో శివప్రకాశ్ రెడ్డి



రాయల్ జర్నలిజ, రాయచోటి సెప్టెంబర్ 21:ఓపెన్ స్కూల్ నందు 2024–25 విద్యాసంవత్సరం ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకునే గడువు సెప్టెంబర్ 28 వ తేదేవరకు 200 రూపాయల అపరాధ రుసుము తొ పొదిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాశ్ రెడ్డి వొక ప్రకటనలో తెలియజేశారు అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజు అడ్మిషన్ ఫీస్ ఈనెల 30 వరకు ఆన్ లైన్ లో చెల్లించవచ్చు అన్నారు. జిల్లా లోని డ్రాప్ ఔట్ స్టూడెంట్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన జిల్లా నందలి పదవ తరగతి మరియు ఇంటర్ నందు చేరగలిగే వయసు ఉన్న 754 మంది విద్యార్థుల డ్రాప్ ఔట్ చిల్డ్రన్ వివరాలు మండలము నందలి పాఠశాలల వారిగా మండల విద్యాశాఖాధికారులు వద్ద వున్నదని వారినందరినీ మండలమునందలి కో ఆర్డినేటర్ లు తమ తమ సెంటర్స్ నందు చేర్చుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లు ఈవిషయాన్ని విరివిగా ప్రచారం చేసి అందరూ ప్రవేశాలు పొందేలాగ ప్రయతించాలన్నారు.

# A six-year-old child died of dengue fever

## *Condolences on the death of MPP, ZPTC ,Vice MPP*





AMARAPURAM Royal Journlism September 21: Akshaya (06), a class one student of K Sivaram MPP School under the mandal, was suffering from dengue fever for the past ten days and was shifted to Tumukuru Government Family members said that he died of dengue fever at the private Ramaiah Hospital in Bangalore on Friday evening.Hospital from her native village Keshivaram, but the doctors there referred her to Bangalore for better treatment.Family members said that he died of dengue fever at the private Ramaiah Hospital in Bangalore on Friday evening.YCP Leaders MP Eranna ZPTC Swarakka Narasimhamurthy Vice MP Krishnamurthy Gram Panchayat Sarpanch Chittanna visited the victim's family. The dead six-year-old child was paid tribute by placing flowers.Rangaswamy, father of the deceased student's mother, Lingamma, said that Dr. Bhargav of Hemavati PHC monitored the student who was infected with dengue fever.A sad shadow has been cast over the death of a six-year-old girl suffering from dengue fever in the village.

# MLA MS Raju and former MLC Gundumala made a surprise inspection of the KGBV school






Amalapuram Royal Journalism September 21: Madakasira MLA Mms Raju and former MLC Gundumala Thippeswamy conducted a surprise inspection of Halukuru KGBV School in the mandal.It is learned that MLA Mms Raju and former MLC Gundumala Thippeswamy have instructed the staff to bring them closer to the students with friendly style of education.Later, students were asked about hostel accommodation and illness. The MLA informed the students that if they do not follow the meal menu properly, they can complain to me.Those present said that they have already visited and inspected Amarapuram government school many times and this is the second time. Mandal leaders along with Mandal convener Ganesh and Prasad participated in this program.

# Varasiddhi Vinayaka immersion program

## CI Rajakumar and police personnel involved in the deployment







AMARAPURAM Royal Journalism September 21:The immersion program of Sri Varasiddhi Vinayaka Vigneswara organized in the premises of the local old police station in the center was a grand procession of Gananath through the streets with performances by cultural artists, DJ sounds and instrumentals and recorded dances.A large number of devotees came to visit Lord Vigneswara. The committee members organized food donation program for the devotees present.Madakasira CI Rajakumar and Gudibanda SI with their staff have made a strong security to prevent any untoward incident for this Ganeshnath immersion program.Visual performances by cultural artists impressed the devotees who attended the immersion program. Devotees flocked to take selfies with the figures of the artists.From Old Police Station Precinct to Amarapuram RTC Bus Stand and then to Police Station Circle through the streets, the Ganasatha immersion program was conducted.

# టీటీడీపై కొత్త పాలసీ: సీబీఐ ఎంక్వైరీ: ముప్పేట దాడి

అమరావతి : పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ తయారీపై నెలకొన్న వివాదం.. చిలికి చిలికి గాలీవానగా మారింది. రాజకీయ దుమారాన్ని రేపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో నాయకుల మధ్య మాటల యుద్ధానికి తెరతీసింది. ఆరోపణలు– ప్రత్యారోపణలకు కారణమైంది. కలియుగ వైకుంఠంలా అలరారుతున్న, సాక్షాత్ శ్రీమహావిష్ణువే కొలువుదీరిన తిరుమలపై, అక్కడి పవిత్రతపై, స్వామివారి లడ్డూ ప్రసాదంపై వివాదం చెలరేగడం అటు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కోట్లాదిమంది హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం కావడం వల్ల అటు జాతీయ మీడియా సైతం దీనికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని నాసిరకంగా తయారు చేస్తోన్నారని, నాణ్యత రహితమైన వస్తువులను వినియోగిస్తోన్నారంటూ చంద్రబాబు రెండు రోజుల కిందట ఆరోపించిన విషయం తెలిసిందే. నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వాడారంటూ.. గత వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఘాటు ఆరోపణలు చేశారు. ఈ విమర్శలు– సరికొత్త వివాదానికి తెర తీసినట్టయింది. ఈ పరిణామాలపై మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. జంతువుల కొవ్వుతో శ్రీవారి లడ్డూను తయారు చేశారంటూ వస్తోన్న ఆరోపణల్లో గల వాస్తవాలను వెలికి తీయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ అంశంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలనే డిమాండ్ ఉందని, దాని పట్ల సానుకూల నిర్ణయం తీసుకుంటామని లోకేష్ అన్నారు. సీబీఐతో విచారణ చేయించడంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ స్టేట్‌మెంట్ ఇస్తారని స్పష్టం చేశారు. దోషులు ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# కేంద్రంతో అటో ఇటో తేల్చుకుంటాం: ఆయన నోట చంద్రబాబు మాట



హైదరాబాద్ : వన్ నేషన్– వన్ ఎలక్షన్ నిర్వహణ దిశగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి వడివడిగా అడుగులు వేస్తోంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి రంగం సిద్ధం చేసింది. ఈ అయిదేళ్ల కాలంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను నిర్వహించబోతోన్నామనే సంకేతాలను పంపించింది. గతంలో ఈ జమిలి ఎన్నికలను నిర్వహించడానికి గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయడానికి ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ సిఫాసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీ ఇప్పటికే అందజేసిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది కూడా. పూర్తిస్థాయిలో చర్చ అనంతరం ఈ ప్రతిపాదనలను మంత్రివర్గం యధాతథంగా ఆమోదించింది. త్వరలో ఏర్పాటు కాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. 2027లో ఏ క్షణంలోనైనా జమిలి ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. దీనిపై తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్లకు వ్యతిరేకంగా మాట్లాడారు. దీన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దీన్ని అమలు చేయనివ్వబోమని తేల్చి చెప్పారు. ఇటీవలే కన్నుమూసిన సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఏచూరీతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. సీతారాం ఏచూరి మరణం.. వామపక్షాలకు తీరని లోటని, జాతీయ రాజకీయాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. దేశంలో అన్ని రాజకీయ వేదికలపై తన గొంతును వినిపించడం ద్వారా పేదలకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోని అన్ని ప్రజాస్వామ్య వేదికలపైనా దేశ ఘనకీర్తిని చాటారని చెప్పారు. ఏచూరీ, ఎస్ జైపాల్ రెడ్డి వంటి జాతీయ స్థాయి నాయకులు దేశంలో ప్రజాస్వామ్యంలో బలోపేతం కావడంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. తుది శ్వాస విడిచే వరకు ఏచూరి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, జీవితాంతం పేదల కోసం పోరాడారని చెప్పారు. ఆయన పార్థివదేహాన్ని ఆసుపత్రికి అందించాలన్న కుటుంబ సభ్యుల నిర్ణయం అభినందనీయమని చెప్పారు. యూపీఏ హయాంలో పేదల సంక్షేమానికి సంబంధించిన కీలక బిల్లులకు మద్దతివ్వడంలో సీతారాం చురుకైన పాత్ర పోషించారని రేవంత్ చెప్పారు. సీతారాంను ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ తన గురువుగా భావించారని గుర్తు చేశారు. క్లిష్ట సమయాల్లో దేశానికి దిశానిర్దేశం చేసే ఏచూరి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబళించాలని అనుకుంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో సీతారాం ఏచూరి లేకపోవడం తీరని లోటు అని రేవంత్ చెప్పారు. ఏచూరి చూపిన మార్గంలో నడుస్తామని, జమిలి ఎన్నికలను అడ్డుకుంటామని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని తేల్చి చెప్పారు.

# అయోధ్య కు లడ్డులు పంపించారు.. కాబట్టే దొరికారు : మాధవి లత




అమరావతి: ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లోనే కాకుండా తెలంగాణతో పాటుగా దేశ వ్యాప్తంగా తిరుమల లడ్డు వ్యవహారం పెద్ద చర్చగా మారింది. శ్రీవారి లడ్డులో కల్తీ వెయ్యి వాడారు అని సీఎం చంద్రబాబే స్వయంగా ప్రకటించడంతో ఇది పెద్ద చర్చగా మారింది. అయితే ఇప్పటికే ఈ విషయం పై చాల మంది నేతలు చాల రకాలుగా స్పందించారు. ఇక తాజాగా బీజేపీ నేత మాధవి లత కూడా ఈ వ్యవహారం పై రియాక్ట్ అయ్యారు. తిరుపతి లడ్డు అంశం పై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలి అని అన్నారు. దైవ భక్తులు అయిన మోడీ, అమిత్ షాకి సీబీఐ విచారణ జరిపించాలనీ అందరూ మేసేజ్ లు పంపియండి అంటూ ప్రజలకు సూచించారు ఆమె. ఈ విషయంలో హిందువులు ఇక కాం గా ఉండరు. రాజకీయాలతో నాకు సంబంధం లేదు. ఇది మా విశ్వాసాలకు సంబంధించిన అంశం. మాకు నిజం తెలియాలి. ఇక పై హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల జోక్యం ఉండకూడదు. చంద్రబాబు నాయుడు ఆధారాలు లేకుండా మాట్లాడరు కదా%ౌ% అయోధ్యకు ఈ లడ్డులు పంపించారు. రామునికి పంపారు కాబట్టే అసలు విషయం బయట పడ్డది అని మాధవి లత అన్నారు.

# దుర్గమ్మకు ఇష్టమైన పువ్వులు, ఆకులతో నవరాత్రుల్లో పూజ చేస్తే కష్టాలు మాయం..



అమరావతి: హిందూ ధర్మంలో జ్యోతిష్యశాస్త్రంలో చెట్లు, మొక్కలను చాలా అద్భుతంగా పరిగణిస్తారు. మతపరమైన దృక్కోణంలో చూస్తే కొన్ని చెట్లు, మొక్కలు చాలా ముఖ్యమైనవి. అవి జాతకంలోని గ్రహాలు, నక్షత్రాల దుష్ప్రభావాలను కూడా తగ్గిస్తాయి. ఈ మొక్కల్లో ఒకటి జమ్మి చెట్టు. శరన్నవరాత్రుల ఉత్సవాలల్లో దుర్గాదేవికి ఎర్రటి పువ్వులతో ఉన్న జమ్మి ఆకులను సమర్పించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోతాయని నమ్ముతారు. నవరాత్రులలో దుర్గదేవిని జమ్మి ఆకులతో పూజిస్తారు. ఇంట్లో సంతోషం, శాంతి : నవరాత్రులలో ప్రతిరోజూ దుర్గాదేవికి ఎర్రటి మందారం పువ్వులతో పూజ చేస్తారు. వివిధ పురాణాలు, శాస్త్రాలలో ఎరుపు మందారం పువ్వులతో అమ్మవారిని పూజించడం గురించి వివరించబడింది. అయితే జమ్మి పువ్వులు, ఆకులు కూడా అమ్మవారికి ఎంతో ప్రీతికరమైనవని చాలా తక్కువ మందికి తెలుసు. నవరాత్రులలో ప్రతిరోజూ అమ్మవారికి ఒక్కటైనా మందారం పువ్వు, శమీ పువ్వులతో ఉన్న ఆకును సమర్పిస్తే భగవతి దేవి అపారమైన అనుగ్రహాన్ని పొందుతారు. అమ్మవారిని వీటితో పూజించడం వలన ఇంట్లో సుఖశాంతులు నెలకొంటాయి. అన్ని కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం. పురాణశాస్త్రంలో జమ్మి విశిష్టత : జమ్మి ఆకులకు సంబంధించి ఒక పురాణం కూడా ఉంది. పురాణాల ప్రకారం దసరా రోజున దశరథ మహారాజు జమ్మి చెట్టు నుండి బంగారు నాణేలను అందుకున్నాడు.. అప్పటి నుంచి దసరా రోజున శమీ వృక్షాన్ని పూజించే సంప్రదాయం కొనసాగుతోంది. శ్రీరాముడు దుర్గామాత పూజతో పాటు శమీ వృక్షాన్ని కూడా పూజించాడని మరో కథనం. అంతేకాదు పాండవుల మధ్యముడు జమ్మి చెట్టు మీద నుంచి తన ధనస్సుని దసరా రోజున తీసుకున్నాడని విశ్వాసం. కనుక నవరాత్రి ఉత్సవాల ముగింపులో 10వ రోజుజైన దసరా రోజున శమీ వృక్షాన్ని పూజించడం వల్ల ఇంట్లో సిరి సంపదలు చేకూరుతాయని.. భక్తుల కోరికలు త్వరగా నెరవేరుతాయని నమ్మకం. ఈ చెట్టు ఆకులను ఇంట్లో ఎక్కడ పాతిపెట్టాలి: జమ్మి చెట్టు చాలా అద్భుత వృక్షంగా పరిగణించబడుతుంది. ఈ చెట్టును ఇంటి ఆవరణలో నాటడం వల్ల దేవతల ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. ఇంటికి దక్షిణ దిక్కున లేదా తూర్పు దిక్కున జమ్మి చెట్టున ఉంచి నిత్యపూజలు చేసి దీపం వెలిగించాలి. ఇలా చేయడం వలన ఇంట్లో గ్రహాల ప్రతికూల ప్రభావం తగ్గుతుందని విశ్వాసం. జమ్మి చెట్టును నాటడం వల్ల శని దోషం కూడా తొలగిపోతుంది. జమ్మి ఆకులను ఇంట్లో పూజ గదిలో పెట్టుకోవడం వలనా తంత్ర–మంత్రం, ప్రతికూల శక్తి ప్రభావం తగ్గుతుంది. విజయదశమి రోజున ప్రదోష సమయంలో జమ్మి చెట్టుని పూజించాలి. దుఃఖం, ఆర్థిక కష్టాల నుంచి ఉపశమనం : తంత్ర శాస్త్రంలో దుర్గాదేవికి క్రమం తప్పకుండా జమ్మి ఆకులను సమర్పించడం శుభప్రదం. అమ్మవారు సంతోషించి తన భక్తుల కుటుంబాన్ని ఆశీర్వదిస్తుందని నమ్మకం. దుర్గాదేవికి నిత్యం జమ్మి ఆకును నైవేద్యంగా పెట్టడం వల్ల దుఃఖంతో పాటు ఆర్థిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జమ్మి ఆకులతో ఎలా పూజ చేయాలంటే : అమ్మవారికి జమ్మి ఆకులతో పూజించే ముందు వాటికి చందనం, కుంకుమని దిద్దండి. ఆ తర్వాత అమ్మవారిని ధ్యానిస్తూ కోరికను అమ్మవారి ముందు తెలియజేస్తూ దుర్గమ్మకి జమ్మి పత్రాలు సమర్పించండి.

# ఔషధాల కొనుగోళ్లలో లోపాలు.. వెలుగులోకి సందీప్ ఘోష్ మరిన్ని పాపాలు

కోల్‌కతా: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలు హత్యాచారానికి గురైన ఆర్జీకర్ మెడికల్ కళాశాల అవినీతి పుట్టగా మారిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే కళాశాల ఆర్థిక అవకతవకలపై సీబీఐ చేపట్టిన దర్యాప్తులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ అవినీతి అంతా ఇంతా కాదని తెలుస్తోంది. ఆయన హయాంలో ఆర్జీ కర్ ఆస్పత్రి ఔషధాల కొనుగోళ్లలో అనేక లోపాలను గుర్తించింది. రోగులకు ఇచ్చే మందుల కొనుగోలు ఇష్టారాజ్యంగా చేశారని సీబీఐ ఆరోపించింది. బయటి ఏజెన్సీల నుంచి ఔషధాల కొనుగోలు జరిగినట్లు వెల్లడించింది. బిడ్డర్లను సాంకేతిక మూల్యాంకనం చేయడం వంటి కీలకమైన ప్రక్రియను విస్మరించినట్లు ఆరోపించింది. ప్రముఖ వైద్య సంస్థలకు ఔషధాలను సరఫరా చేసేటప్పుడు సంబంధిత నైపుణ్యం ఆధారంగా బిడ్డర్‌లను షార్ట్‌లిస్ట్ చేస్తారు. సాంకేతిక మూల్యాంకనంలో ఇది తొలి దశ. ఇక రెండో దశలో షార్ట్‌లిస్ట్ చేసిన బిడ్డర్లలో అతితక్కువ ధరను కోట్ చేసిన వారికి కాంట్రాక్ట్ ఇస్తారు. ఇదంతా సాంకేతిక మూల్యాంకన విధానం ద్వారానే జరుగుతుంది.

**హెచ్చరించినా.. నిర్లక్ష్యమే..**

బిడ్డర్లు సరఫరా చేసే ఔషధాలు, వస్తువులపై రోగుల ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఈ విధానం కీలకం. అయితే.. మూల్యాంకనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించిన సీబీఐ.. సందీప్ ఘోష్ హయాంలో ఎన్నో అవకతవకలు జరిగినట్లు ఆరోపించింది.

అర్హత లేకపోయినా బిడ్డర్లను సాంకేతిక మూల్యాంకన ప్రక్రియలో రెండో దశకు అనుమతించినట్లు తెలుస్తోంది. చాలా సందర్భాల్లో తక్కువ ధరను కోట్ చేయడంతో అర్హత లేని బిడ్డర్లకు టెండర్లను కేటాయించారని.. దీనిగురించి జూనియర్లతో సహా కళాశాలలోని అనేకమంది సందీప్ ఘోష్‌ను హెచ్చరించినట్లు సమాచారం. అయినప్పటికీ ఈ విషయంలో ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. కాగా.. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కళాశాల ఆర్థిక అవకతవకలకు పాల్పడిన కేసులో సందీప్ ఘోష్‌ను ఇప్పటికే సీబీఐ అరెస్టు చేసింది. ఆయన అనాథ శవాలను కూడా విక్రయించేవాడని, బంగ్లాదేశ్‌కు అక్రమంగా ఔషధాలను ఎగుమతి చేసేవాడనే అరోపణలు ఉన్నాయి. ఇటీవల సందీప్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దయింది. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. సీబీఐ దర్యాప్తులో తాజాగా ఆయన పాపాలు వెలుగులోకి వచ్చాయి.

# సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు.. ఆ దేవుడే నా నోట నిజాలు చెప్పించాడేమో..?



అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయి. రామతీర్థంలో రాములవారి విగ్రహం తల తొలిగిస్తే దిక్కులేదు.. కనీసం చర్యలు తీసుకోలేదు. ఇలా ఒక్కటని కాదు.. నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదు అన్నారు.. నాటి ప్రభుత్వం ప్రజల సెంటిమెంట్లతో ఆడుకున్నారు. ప్రజల మనోభావాలకు గత ప్రభుత్వం విలువ ఇవ్వలేదు. పోలవరం, అమరావతి నాశనం చేసి.. వాటిపైనా ఎదురు దాడి చేసి తప్పుడు ప్రచారం చేశారు. బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో.. నేడు ప్రకాశం బ్యారేజ్ కు బోట్ల విషయంలో అలాగే మాట్లాడుతున్నారు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్ తో పోల్చాను అన్నారు.. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్డీడీబీ రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా.. బుకాయించే వాళ్లను ఏమనాలి? అని నిలదీశారు చంద్రబాబు.. రూ. 320 కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుంది..? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటి? పరమ పవిత్ర పుణ్యక్షేత్రం విషయంలో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా! తప్పు చేసింది కాక.. ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా ఎలా చెపుతారు..? అంటూ ఫైర్ అయ్యారు.. ప్రభుత్వం మారిన వెంటనే తిరుమల ప్రక్షాళన చేయమని కొత్త ఈవోకు చెప్పాను.. ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి నెయ్యి కోనుగోలు చేశారు. ఈవో ప్రక్షాళన చేశారు.. కానీ ఇవన్నీ రోజూ బయటకు వచ్చి చెప్పలేదు. పని చేసుకుంటూ పోయాడు. ఇప్పుడు ఆ ఏడుకొండల వాడే నాతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించాడేమో! ఆ దేవుడే నా నోటినుంచి నిజాలు చెప్పించాడేమో..? మనం నిమిత్త మాత్రులం. దేవుడే అన్నీ చేయిస్తాడు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు..ఇక, టీటీడీ విషయంలో తదుపరి ఏం చెయ్యాలి.. ఎలా చెయ్యాలి అనేది చర్చిస్తున్నాం అన్నారు సీఎం చంద్రబాబు.. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం అన్నారు.. అయితే, వైవీ సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారు? అని ప్రశ్నించారు.. తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారు. తిరుమల సెట్ ఇంట్లో వేసుకున్నవాడిని ఏమనాలి? కేరళ గురవాయూర్ టెంపుల్ లో చొక్కా విప్పి వెళ్లాలి.. అది సాంప్రదాయం. అందరూ పాటించాలి. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి.. వాటిని ప్రతి ఒక్కరు గౌరవించాలి. శ్రీవారి లడ్డూ కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారు.. కానీ, సాధ్యం కాలేదు. 1817 నుంచి శ్రీవారి లడ్డూ అక్కడ తయారు అవుతోంది. ఆయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డూ తయారు చేయాలని చూశారు. కానీ, సాధ్యం కాలేదు. రోజూ మూడు సార్లు పరీక్షలు చేశాం అని ఎవరిని మభ్యపెడుతున్నారు. గతంలో వైఎస్ ఏడు కొండలను రెండు అన్నాడు.. అప్పుడు వ్యతిరేకించాం.. పోరాడాం.. అమరావతితో రూ. 250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదాం అనుకుంటే దాన్ని కుదించారు అని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతాం. వరద బాధితులకు వేగంగా సాయం అందేలా చేస్తాం.

# గెవితిమ్మరాయ స్వామి వారి ఆలయం శ్రీ వారికి ప్రత్యేక పూజలు



రామసముద్రం సెప్టెంబర్ 21 రాయల్ జర్నలిజం:మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై గెవిలో వెలిసిన గెవితిమ్మరాయ స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఆలయం శుద్ధి ఉదయం పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారు మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం. స్వామిని దర్శించు కున్న ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరెడ్డి, అగిస్తప్ప, వీరికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలాగే చెంబకూరు రోడ్డులోని శనేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధవటం మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథరామా నాయుడు



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 21: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథరామ నాయుడు గారు సచివాలయ సిబ్బందితో కలిసి జంగాలపల్లి పంచాయతీలోని కమ్మపాలెం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను జనసేన పార్టీ అధ్యక్షులు, పంచాయతీరాజ్ అటవీ శాఖ మాత్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మరియు మన దేశ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారి సహకారంతో ఒక గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రజల ఆశీస్సులతో అఖండ మెజారిటీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తి చేసుకుని అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నది అని తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు...

– యువగళం పథకం కింద నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ని మొదటి సంతకం చేసి ప్రకటించి "బాబు సూపర్ సిక్స్" కు నాంది పలికారు.

–ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధాప్య పింఛన్ 3000 నుంచి ఒకేసారి 4000, వికలాంగ పించెను 3000 నుంచి ఒకేసారి 6000 కు పెంచినారు.

– రైతన్నలకు ప్రజా కంటకంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టిలి ను రద్దు చేశారు.

– రైతులకు గత ప్రభుత్వ ధాన్యం కొలుగోలులో చేసిన బకాయిలను రూ. 1674 కోట్లు మన ప్రభుత్వం ఏర్పడ్డాక చెల్లించడం జరిగింది.

– కృష్ణానది, బుడమేరుల వరద బీభత్సానికి అతలాకుతలమవుతున్న అక్కడి ప్రాంత ప్రజలకు అహర్నిశలు వెంట ఉండి వారిని అన్ని విధాలుగా ఆదుకున్నారు.

– పేదలకు పట్టెడన్నం పెట్టడమే నిజమైన విజయం అని భావించిన అన్న ఎన్టీఆర్ గారి ఆశల అనుగుణంగా అన్నా క్యాంటీన్ లను విడతల వారీగా ప్రారంభించడం జరిగింది.

– ముఖ్యంగా మనం ఎన్ని మంచి పనులు చేసినా మనపై విషం చిమ్ముతున్న వైకాపా పార్టీ వారి అవినీతిని, వారి బులుగు బాగోతాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టుతున్నారు.

ఇదే విధంగా నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మన కూటమి ప్రభుత్వం మరెన్నో విజయాలు సాధించాలని, చంద్రబాబు నాయుడు గారికి ఆ దేవుని ఆశీస్సులతోపాటు ప్రజల అండదండలు మెండుగా ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేసారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# విజయసాయిరెడ్డి కూతురి స్థలంలో మరోసారి కూల్చివేతలు

వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డికి మరో షాక్ తగిలింది. విశాఖ జిల్లా భీమిలిలో ఆయన కుమార్తె నేహారెడ్డి ఆక్రమిత స్థలంలో మరోసారి కూల్చివేతలు చేపట్టారు జీవీఎంసీ అధికారులు.సీఆర్జడ్ నిబంధనల ఉల్లఘించి అక్కడ ఆమె నిర్మాణాలు చేపట్టిందని ఫిర్యాదులు రావడంతో అధికారులు ఆ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. 1516, 1517, 1519, 1523 సర్వే నంబర్లలో ఉన్న స్థలంలో ఈ నిర్మాణాలు ఉన్నాయి. దాదాపు నాలుగు ఎకరాలను కబ్జా చేసి నేహారెడ్డి నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా నేహారెడ్డివి ఇవి అక్రమ కట్టడాలంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ హైకోర్టులో పిటిషన్ వేయగా... విచారించిన ధర్మాసనం వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూతురుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది.

# విజయనగరంలో హైడ్రా తరహా కూల్చివేతలు.. లబోదిబోమంటున్న బాధితులు..

అమరావతి : విజయనగరం జిల్లాలో హైడ్రా తరహా కూల్చివేతలు సంచలనంగా మారాయి. జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సైతం కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన మాన్సాస్ ట్రస్ట్ భూముల్లో అనుమతులు లేకుండా కట్టడాలు నిర్మించారనే కారణంతో అధికారులు కూల్చివేతలకు దిగారు.ప్రస్తుతం ఈ మాన్సస్ ట్రస్ట్ కు చైర్మన్ గా మాజీ కేంద్రమంత్రి, తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు వ్యవహరిస్తున్నారు.మాన్సస్ ట్రస్ట్ ను అశోక్ గజపతిరాజు తండ్రి డాక్టర్ పివిజి రాజు 1958లో నెలకొల్పారు. జిల్లాలో విద్యా వ్యవస్థ అభివృద్ధితో పాటు పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్న సదుద్దేశ్యంతో ఈ ట్రస్ట్‌ను ప్రారంభించారు. ట్రస్ట్ ప్రారంభించిన తరువాత ఈ ట్రస్ట్ పర్యవేక్షణలో పలు విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. ఆ విద్యాసంస్థల వ్యయప్రయాసలు, బాగోగులు చూసుకునేందుకు సుమారు పదిహేను వేల ఎకరాల భూమిని డాక్టర్ పివిజి రాజు దానం చేశారు. ఆ భూమి ద్వారా వచ్చే సంపాదన ట్రస్ట్ పరిధిలో ఉన్న విద్యాసంస్థలకు మాత్రమే వినియోగించాలని బైలాస్ లో పొందుపరిచారు. అలా ఆ ట్రస్ట్ పరిధిలో ఉన్న పదిహేను వేల ఎకరాల భూమి పాలకమండలి నిర్ణయం లేకుండా ఎవరు అమ్మడానికి కానీ, కొనుగోలు చేయడానికి కుదరదు. అలా అప్పటి నుండి మాన్సస్ భూములు విద్యాసంస్థలు అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగిస్తూ వచ్చారు.అయితే ఈ క్రమంలోనే జిల్లాకేంద్రంతో పాటు పలు చోట్ల విలువైన మాన్సస్ భూములు అన్యాక్రాంతం అయ్యాయి. అలా అన్యాక్రాంతమైన భూమి మార్కెట్ ధర ప్రకారం




కోట్లలోనే ఉంటుంది. ఆ భూముల్లో సుమారు 340 వరకు పక్కా భవనాలు కూడా నిర్మించారు. ఇప్పుడు ఆ భవనాలను తొలగించి భూములను స్వాధీనం చేసుకుంటుంది మాన్సస్ ట్రస్ట్. భవనాలను తొలగించే ముందు నోటీసులు జారీ చేసి చర్యలకు దిగుతోంది. ఈ క్రమంలోనే ధర్మపురిలో నిర్మాణంలో ఉన్న ఒక విల్లాను కూల్చివేశారు. మరికొన్ని నిర్మాణాలు కూడా కూల్చబోతున్నట్లు తెలియజేశారు మాన్సస్ అధికారులు. దీంతో బాధిత కుటుంబాలు లబోదిబోమంటున్నారు. తమకు మాన్సస్ భూమని తెలియదని, వేరే వారి దగ్గర నుండి భూమిని కొనుగోలు చేసి నిర్మాణాలు చేసుకున్నామని గగ్గోలు పెడుతున్నారు. జీవితకాలం కష్టపడి వచ్చిన డబ్బుతో ఇల్లు కట్టుకున్నామని ఇప్పుడు ఆ భూమిని కూల్చివేస్తే తమ జీవితాలు రోడ్డున పడతాయని కన్నీరుమున్నీరు అవుతున్నారు. దీని పై ట్రస్ట్ చైర్మన్ అశోక్ గజపతి రాజు పునరాలోచించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# జానీ ఆ అమ్మాయికి గోల్డ్, క్యాష్ ఇచ్చాడు.. నా దగ్గర ప్రూఫ్స్ ఉన్నాయి : ఆయేషా



హైదరాబాద్ : అత్యాచార ఆరోపణలపై ఇండియన్ కొరియోగ్రాఫర్, నేషనల్ అవార్డ్ విన్నర్ జానీ మాస్టర్ అరెస్టు అయ్యాడు. గోవాలో అదుపులోకి తీసుకున్న హైదరాబాద్ ఎస్ఓటీ పోలీసులు.కేసును పర్యవేక్షిస్తున్న నార్సింగి పోలీసులకు అప్పగించారు. అనంతరం ఉప్పర పల్లి కోర్టులో హాజరు పరచగా.. 14 రోజుల రిమాండ్ విధించింది. ప్రస్తుతం జానీ మాస్టర్ చంచల్ గూడ జైలులో ఉన్నాడు. ఔట్ డోర్ షూటింగ్స్, వ్యానిటీ వ్యాన్, తన ఇంట్లో కూడా జానీ మాస్టర్ పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఆయన దగ్గర అసిస్టెంట్‌గా వర్క్ చేసిన లేడీ కొరియోగ్రాఫర్ చేసిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి.. జానీని అరెస్టు చేశారు. ఇదిలా ఉంటే ఈరోజు ఉప్పరపల్లి కోర్టులో జానీ మాస్టర్ కస్టడీకి అప్పగించాలని పిటిషన్ వేయనున్నారు నార్సింగీ పోలీసులు. ఈ కేసులో అతడిని దాదాపు పదిరోజుల పాటు కస్టడీకి కోరనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో జానీ మాస్టర్ భార్య ఆయేషా.. తామే అసలైన బాధితులమంటూ గోడు వెలిబుచ్చుతోంది. తమపై ఆ అమ్మాయి రాంగ్ కేసులు పెట్టిందని పేర్కొంది. తనను బాబీ(వదిన) అని పిలిచి.. జానీని బావ అంటూ చేరువైందని, తనను పెళ్లి చేసుకోవాలని జానీని బలవంతం పెట్టిందని, లేకుంటే చచ్చిపోతా అంటూ బెదిరించిందని వాపోయింది. తనను వదిన అని పిలిచే సరికి.. అసలు అనుమానించలేదని, తన దగ్గర డబుల్ గేమ్ ప్లే చేసిందని తెలిపింది. చివరకు తనకు విషయం తెలిసి.. ఆ అమ్మాయిని ఇంటికి పిలిచి రాంగ్ వేలో వెళుతున్నావ్ ఇది కరెక్ట్ కాదంటూ కూడా మంచిగా చెప్పానంటూ పేర్కొంది. ఈ ఏజ్‌లో ఎట్రాక్షన్ ఉండొచ్చు.. ఆ వయస్సు ప్రభావం అలాంటిది అని తామిద్దరం చెప్పాడంటూ వెల్లడించింది ఆయేషా. అదే సమయంలో జానీ మాస్టర్ నుండి బంగారం తీసుకున్నట్లు తెలిపింది.జానీ మాస్టర్ నుండి ఆ అమ్మాయి గోల్డ్, క్యాష్ తీసుకుందని, తన వద్ద ప్రూఫ్స్ ఉన్నాయని చెప్పింది ఆయన భార్య ఆయేషా. ' ఆ అమ్మాయికి జానీ మాస్టర్ నుండి గోల్డ్, క్యాష్ తీసుకుంది. నా భర్త ఆమెకు ఏమేమీ ఇచ్చారో ప్రూఫ్స్ ఉన్నాయి. నాకు ఈ గిఫ్ట్ కొనివ్వు, నాకు అది కొనివ్వు, ఇది ఇవ్వు అంటూ అడిగేది. నా దగ్గర ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ ఉన్నాయని డబ్బులు తీసుకుంది. ఇదంతా ఆమె అమ్మ నడిపిస్తున్న నాటకం. ఏ అమ్మా పెళ్లైన మగాడి దగ్గరకు పంపుదు కదా. ఇది పక్కా హనీ ట్రాప్. బాధితురాలు అని చెప్పుకుంటున్న ఆమె డబుల్ గేమ్ ప్లే చేసింది. దీని వ్లల నేను ఆత్మహత్యకు యత్నించా. నా బిడ్డలకు దూరం అయ్యా.ఆ అమ్మాయి ఆడుతున్న గేమ్ నాకు తెలిసి..దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలన్న ఉద్దేశంతో ఇంటికి వెళ్లి అడిగా.. అప్పుడు కూడా జానీ మాస్టర్‌కు దగ్గరగా జరుగుతుంటే.. నేను ఓర్వలేక.. దూరంగా జరుగూ అంటూ హెచ్చరించా. అప్పుడు కూడా మా మధ్య ఏం లేదు అంది. ఆ ప్రూఫ్ కూడా ఉంది. ఆ అమ్మాయి, వాళ్ల అమ్మ ఇద్దరు సైకోస్. ఇప్పుడు ఎవరైతే ఆమెకు లైఫ్ ఇస్తున్నారో.. వాళ్లు కూడా త్వరలోనే బయటకు వస్తారు. అది ఎంత పెద్ద స్టారైనా కానీ.. రోడ్డు మీదకు వస్తారు' అంటూ హెచ్చరించింది ఆయేషా.. ఇదిలా ఉంటే ఈ కేసులో జానీ బెయిల్ కోసం ఆయన తరుపు న్యాయవాది ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ఘటనలో ఎవరిదీ తప్పు అనుకుంటున్నారో మీ అభిప్రాయాన్ని కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# వైసీపీ క్యాడర్‌కు బూస్ట్ ఇచ్చిన జగన్.. సీమ యాసలో లాస్ట్ పంచ్.. కామెంట్స్ వైరల్

అమరావతి : ఇటీవల వైసీపీకి చెందిన సీనియర్ లీడర్లు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, సామినేని ఉదయభాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. జనసేనలో చేరడానికి సిద్ధమయ్యారు.అంతకు ముందు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇంకా చాలామంది నేతలు వైసీపీ గోడ దూకడానికి రెడీగా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. దీంతో ఇక వైసీపీ పని అయిపోందనే కామెంట్స్.. ఆ పార్టీ క్యాడర్‌ను భయపెట్టాయి. కానీ.. జగన్ శుక్రవారం చేసిన కామెంట్స్.. వైసీపీ క్యాడర్‌కు ధైర్యాన్ని ఇచ్చాయి.శుక్రవారం తాడేపల్లిలోని నివాసంలో జగన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై మాట్లాడారు. 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు. అలాగే తిరుమల లడ్డూ, కల్తీ నెయ్యి వ్యవహారంపై తనదైన శైలిలో కౌంటర్లు ఇచ్చారు. ఇదే ప్రెస్‌మీట్ చివర్లో జర్నలిస్టులు జగన్‌ను కొన్ని ప్రశ్నలు అడిగారు. వాటిల్లో ముఖ్యంగా సీనియర్ లీడర్లు పార్టీ మారుతున్నారు కదా అని జర్నలిస్టులు ప్రశ్నించగా.. జగన్ తన స్టైల్‌లో ఆన్సర్ చెప్పారు. జగన్ చెప్పిన సమాధానం ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది.

**సీమ యాసలో..:** 'యా సీనియర్ లీడర్ పోయేది.. పోతే ఏమవుతుంది.. ఇంకొకరు వస్తారు.. లీడర్ అనేవాడు ప్రజల్లో నుంచి పుట్టాలి' అని జగన్ రాయలసీమ యాసలో వ్యాఖ్యానించారు. అంతే.. శుక్రవారం మాట్లాడిన ప్రెస్‌మీట్ అంశాలు అన్నీ పక్కకుపోయి.. జగన్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైసీపీ సోషల్ మీడియా జగన్ చేసిన ఈ కామెంట్స్‌తో ఓ వీడియో ప్రిపేర్ చేసింది. దాన్ని వైసీపీ క్యాడర్ షేర్ చేస్తున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్‌ల్లో జగన్ మాట్లాడిన వీడియో చక్కర్లు కొడుతోంది. జగన్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు వైసీపీ క్యాడర్‌లో ధైర్యాన్ని నింపాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.



**వైసీపీలో ఇద్దరే శాశ్వతం..**గతంలో నిర్వహించిన వైసీపీ ప్లీనరీలో మాజీమంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చాయి. 'వైసీపీలో ఇద్దరే శాశ్వతం.. లీడర్లు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ.. జెండా మోసే కార్యకర్త, జగన్.. ఈ ఇద్దరే పార్టీలో పర్మనెంట్' అని పేర్ని నాని వ్యాఖ్యానించారు. నాని చేసిన ఈ కామెంట్స్, జగన్ తాజాగా చేసిన వ్యాఖ్యలకు జోడించి చేసిన వీడియోలు ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్‌లో చక్కర్లు కొడుతున్నాయి. గతంలో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు నిజమేనని.. వైసీపీలో ఈ ఇద్దరే శాశ్వతం అని క్యాడర్ చెబుతున్నారు.

**జగన్ మొండోడు..:** జగన్ మొండోడు అని చాలామంది చెబుతుంటారు. తాజాగా పార్టీ మారుతున్న లీడర్లను ఉద్దేశించి చేసిన కామెంట్స్ కూడా జగన్ మొండోడు అనే మాటలకు బలం చేకూరుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 'జగన్ ఆలోచనలను అందుకోవడం ఎవరికి సాధ్యం కాదు..జగన్ విషయంలో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా..

# సామాన్యులకు షాకిచ్చిన మోడీ సర్కార్.. భారీగా పెరిగిన వంట నూనె ధరలు.. లీటర్ ఎంత పెరిగిందంటే?

అమరావతి : ఇప్పటికే కూరగాయల ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉరుము.. ఉరుమి.. మంగళం మీద పడినట్లు.... కూరగాయల ధరలు చేసిన ధరల గాయం నుంచి జనం తేరుకోకముందే కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు పిడుగులాంటి వార్త చెప్పింది.వంటనూనెలపై దిగుమతి సుంకం పెంచుతున్నట్లు మోడీ సర్కార్ చేసిన ప్రకటనతో నూనెల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి.కేంద్రం ప్రభుత్వ ప్రకటన సామాన్యులపై పెనుభారం మోపింది. మొన్నటి దాకా సాధారణంగా ఉన్న వంటనూనెల ధరలు ఒక్కసారిగా 20 రూపాయల వరకు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లీటరు వంటనూనెపై 15 రూపాయల నుంచి 20 రూపాయల వరకు పెంచడంతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. ఇప్పటివరకు లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర 115 రూపాయలు ఉండగా, ఒకే రోజు తేడాలో 130 రూపాయలకు చేరింది. పామోలిన్ ధర లీటరు 115 రూపాయలకు పెరిగింది.ముడి పామోలిన్, సోయా, పొద్దు తిరుగుడుపై సుంకం విధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ప్రకటనతో వ్యాపారులు ఒక్కసారిగా నూనెల ధరలు పెంచేశారు. వంటనూనెలతో పాటు పూజకు ఉపయోగించే నూనె ధరలు కూడా లీటరుకు 15 రూపాయలకు పైగా పెంచేశారు. దుకాణాల్లోనే కాదు ఆన్‌లైన్ విక్రయ సంస్థలు కూడా ధరలను పెంచాయి. కేంద్రం దిగుమతి సుంకం పెంచడంతోనే తాము ధరలు పెంచాల్సి వచ్చిందంటున్నారు వ్యాపారులు.వంటనూనెల ధరల పెంపుతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. నిల్వ ఉన్న సరకుపైనా ధరలు పెంచడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత పెరుగుతాయనే సమాచారంతో సామాన్యుల పరిస్థితి ఏమిటని వినియోగదారులు వాపోతున్నారు.పామోలిన్ ఆయిల్‌ను హోల్‌సేల్‌లో లీటరు 110 రూపాయలకు అమ్ముతుండగా.. చిల్లరగా దుకాణాల్లో 115 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర కొన్ని దుకాణాల్లో 140 రూపాయలకు చేరింది. పూజలకు ఉపయోగించే నూనెల లీటరు ధర మొన్నటి వరకు 109 రూపాయలు ఉండగా.. ప్రస్తుతం 120 రూపాయల ధర పలుకుతోందంటున్నారు మహిళలు.

# ధర్మానకు భారీ ఆఫర్.. ఉత్తరాంధ్రలో వైసీపీకి షాక్!

అమరావతి : వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు పార్టీ మారతారన్న ప్రచారం శ్రీకాకుళం జిల్లాలో పెద్ద ఎత్తున సాగుతోంది. గత కొద్దిరోజులుగా ఆయన పార్టీకి దూరంగా ఉన్నారు.ఇంటి నుంచి బయటకు రావడం లేదు. కనీసం తనకు ఇష్టమైన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, జయంతి కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి పెద్దగా బయటకు కనిపించడం లేదు. జగన్ ను కలిసి రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లు చెప్పినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఇటీవల వరుసగా పార్టీ కార్యక్రమాలకు ఆయన డుమ్మా కొడుతున్నారు. దీంతో ధర్మాన తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా పెద్దల సభకు వెళ్లాలన్నది ధర్మాన ప్రసాదరావు టార్గెట్. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన ధర్మాన.. చిన్న వయసులోనే మంత్రిగా ఎన్నికయ్యారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్లో కొనసాగారు. 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిత్వ శాఖను దక్కించుకున్నారు. 2009లో సైతం కాంగ్రెస్ అభ్యర్థిగా తాను గెలవడమే కాదు.. శ్రీకాకుళం జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపునకు దోహదపడ్డారు. మరోసారి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కానీ వైయస్సార్ అకాల మరణంతో గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు.

### వైసీపీలో ఇమడలేక

వైసిపి ఆవిర్భావం తర్వాత కొద్దిరోజుల పాటు ఆ పార్టీలో చేరేందుకు ఇష్టపడలేదు. రాష్ట్ర విభజనతో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అచేతనంగా మారింది. దీంతో ధర్మాన ఆ పార్టీని వీడక తప్పలేదు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ధర్మానకు ఓటమి ఎదురైంది. అయితే జగన్ విషయంలో ధర్మానకు చాలా రకాల అభ్యంతరాలు ఉన్నాయి. అయినా సరే కలిసి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది.2019 ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంతో పోటీ చేశారు ధర్మాన. ఆ ఎన్నికల్లో గెలిచేసరికి మంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. కానీ ధర్మాన ప్రసాదరావు సోదరుడు కృష్ణదాస్ ను పరిగణలోకి తీసుకున్న జగన్ ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు. కానీవిస్తరణలో కృష్ణదాస్ ను తప్పించి చివరి రెండు సంవత్సరాలు ప్రసాదరావుకు అవకాశం ఇచ్చారు.

### వైఎస్ఆర్ వద్ద ప్రాధాన్యం

అయితే రాజశేఖర్ రెడ్డి వద్ద ఉన్న ప్రాధాన్యం జగన్ వద్ద తనకు




దక్కలేదన్నది ధర్మాన ప్రసాదరావు ఆవేదన. పేరుకే మంత్రి పదవి కానీ.. ఆయన రెండేళ్ల పాటు పెద్దగా యాక్టివ్ గా లేరు. ఈ ఎన్నికల్లో అయిష్టంగానే పోటీ చేశారు. కానీ ఓ సాధారణ సర్పంచి చేతిలో ఓటమి చవిచూశారు. శ్రీకాకుళం టిడిపి సంస్థాగతంగా బలమైన నియోజకవర్గం. అందుకే వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్తు ఉండదని ధర్మాన భావిస్తున్నారు. ఆ పార్టీ కంటే టిడిపి మేలని ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది.

### ఇక్కడ ఉండడం కష్టమే

ఉమ్మడి రాష్ట్రంలోనే ధర్మాన ప్రసాదరావు బలమైన బీసీ నేత. కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగారు. అయితే ఇప్పుడు ఆయన కుమారుడు రామ్మోహన్ నాయుడు కు రాజకీయ భవిష్యత్తు ఇవ్వాలని భావిస్తున్నారు. కానీ వైసీపీలో ఉంటే భవిష్యత్తు ఉండదని అంచనాకు వస్తున్నారు. తనకు రాజ్యసభ తో పాటు వచ్చే ఎన్నికల్లో తన కుమారుడికి ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేయాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే టిడిపి కూటమికి భారీగా రాజ్యసభ స్థానాలు దక్కే అవకాశం ఉంది. రాజ్యసభకు ధర్మాన ప్రసాదరావును పంపించడం ద్వారా బలమైన బీసీ వర్గాలకు.. సరైన సంకేతాలు పంపించాలని చంద్రబాబు భావిస్తున్నారు. మొత్తానికి అయితే ధర్మాన వ్యవహార శైలి చూస్తుంటే టిడిపి నుంచి భారీ ఆఫర్ ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. శ్రీకాకుళం జిల్లా సమీక్ష ఇటీవల జగన్ నిర్వహించారు. ధర్మాన ప్రసాదరావు హాజరు కాకపోవడంతో.. ఆయన మనసు మారిందన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# హుస్సేన్ సాగర్ నుంచి ఖైరతాబాద్ గణపతి అవశేషాల తొలగింపు..



హైదరాబాద్ : హుస్సేన్ సాగర్ నుంచి అవశేషాల తొలగింపులో భాగంగా మహా గణనాథుడి ఉక్కు మాతృకలను సిబ్బంది బయటకు వెలికితీశారు. నిన్న(శుక్రవారం) గణనాథుడి ఉక్కు మాతృకలను బయటకు తీశారు.ఈ నెల 17న హుస్సేన్ సాగర్ లో ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన కార్యక్రమం జరిగిన సంగతి తెలిసిందే. 11 రోజుల పాటు లక్షలాది మందిని ఆశీర్వదించిన 70 అడుగుల విఘ్నేశ్వరుడు మంగళవారం పూర్తిగా నిమజ్జనం అయ్యారు. మహా గణపతి శోభాయాత్ర ఈ నెల 17న ఉదయం 6.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు ముగిసింది. మహాగణపతిని ట్రైలర్‌పైకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ క్రూయిజ్ క్రేన్‌ను ఉపయోగించారు. ఈ క్రేన్‌లోని 142 అడుగుల జాక్‌ను 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఎత్తడానికి ఉపయోగించారు. కాగా, మహాగణపతి హుండీ ద్వారా రూ.75 లక్షల ఆదాయం సమకూరినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఖైరతాబాద్ వినాయకుడి ఉక్కు మాతృకలను తీసే పనులు జరుగుతాయని క్రేన్ ఆపరేటర్ అన్వర్ పేర్కొన్నారు. నిమజ్జనం ఐన మూడురోజుల తర్వత ఖైరతాబాద్ బడా గణేష్ ను క్రేన్ సహాయంతో బయటకు తీశారు.అనంతరం హుస్సేన్ సాగర్‌లో పేరుకు పోయిన మురికిని బయటకు తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు అధికారులు. నిమజ్జనం తరువాత మట్టి, చెత్త, పూలను తొంగించే పనిలో నిమగ్నమయ్యారు. తీసిన చెత్తను డంప్ లకు తీసుకుని వెళుతున్నారు.ఈ కార్యక్రమాన్ని సుమారు 20 మందికి పైగా ఈ ఉక్కును తొలగించేందుకు ఉంటారు. రవి క్రేన్ నుంచి ఈ చెత్తను బయటకు తీస్తామని పేర్కొన్నారు. 2007 నుంచి ఈ రవి క్రేన్ ద్వారానే వినాయక నిమజ్జనానికి, ఆ తరువాత చెత్తను తీసేందుకు కూడ వాడతారని పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు విరాళం అందజేసిన జబర్దస్త్ కమెడియన్.. ఎన్ని లక్షలు ఇచ్చారంటే?

అమరావతి : జబర్దస్త్ షోద్వారా చాలా మంది పాపులారిటీ సంపాదించుకున్నారు. అలా ఫేమస్ అయిన వారిలో హైపర్ ఆదిఒకరు.తన కామెడి, పంచ్‌లతో తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. అలాగే డబుల్ మీనింగ్ డైలాగ్స్ యూస్ చేస్తూ విమర్శలను సైతం ఎదుర్కొంటున్నాడు. ఇదిలా ఉంటే, రీసెంట్‌గా కురిసిన వర్షాలకు ఏపీలోని విజయవాడ, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలు వరదలతో నీటమునిగి అస్తవ్యస్తం అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు సహాయం చేశారు.ఈ క్రమంలో హైపర్ ఆది కూడా ఏపీలోని వరద బాధితులకు విరాళంగా.. 3లక్షల రూపాయలకు సంబంధించిన చెక్‌ను స్వయంగా పవన్ కళ్యాణ్‌ను కలిసి అందజేశారు. వీటిని వరదల కారణంగా నష్టపోయిన పంచాయితీలకు అందజేయాలని కోరారు. ఈ మూడు లక్షల్లో వరదల పీడిత గ్రామమైన ఎ.కె



మల్లవరం (పిఠాపురం నియోజకవర్గం) లక్ష ఇవ్వాలని నిర్ణయించగా.. మిగతా రూ. 2లక్షలు తన స్వంత గ్రామ మైన పల్లాపల్లి గ్రామ పంచాయతీ (ప్రకాశం జిల్లా) కోసం ఇచ్చారు.

# WORLD YOUTH SKILL DAY WAS CELEBRATED SUCCESSFULLY



Royal Journalism ( Bapatla ) July 15 : World Youth Skills Day was organized at Bapatla Engineering College under the auspices of NSS Units and Institutions Innovation Council. On this occasion, College Principal Dr. Sheikh Nazir said that every year on July 15, World Youth Skills Day is celebrated worldwide and technical vocational education and training institutes, public and private sectors are celebrating this day as an opportunity to know the importance of equipping youth with skills for employment and entrepreneurship. This year%µ%s theme was the key role that youth play in building peace and resolving conflict. IIC Convener of the College Dr. CH. Lakshmi Srinivas said that the need of start-up companies and the required skills, the schemes offered by the state and central governments and the training were given to the students in detail. College Dean Student Affairs Professor D. Niranjan Babu said that developing the skills required for employment generation will help the youth to become more competitive in the job market, increase their chances of getting meaningful employment and help them achieve success. A skilled and educated youth population will contribute to economic innovation, productivity and development, he said. IIC Members Lenin Babu, Ganapathy Prasad and NSS Officers K Rajendra, Y Sruthi, faculty and students participated in this program and celebrated it.



# Brokerage Call: 2 Adani Group Stocks To Buy Next Week For Potential Upside of Up To 50%

The two Adani Group companies that have got buy calls from top Indian brokerages are Adani Green Energy and ACC Ltd. While ICICI Direct Research has set a target price of Rs 3225 for ACC in 12 months, Ventura Securities has set a target price of Rs 2,830 for Adani Green Energy in 24 months.

Adani Green Energy Share Price Target"Post Hindenburg controversy, Adani Green Energy Limited (AGEL) experienced a significant decline of approximately 77% in its stock price. However, the stock has since rebounded strongly, gaining 288% and reaching a CMP of INR 1,890 per share. Taking advantage of the steep decline, marquee investors like GQG and IHC have shown confidence in the company by increasing their stakes. Promoters are reinforcing their commitment by injecting INR 9,350 crore through the issuance of warrants, with INR 2,338 crore already infused at INR 1,481 per share," said Ventura Securities in a report on 4th April. "Moreover, TotalEnergies has strengthened its strategic partnership with AGEL by investing USD 300 million in an AGEL subsidiary, acquiring a 50% stake in the projects. Our discussions with management indicate the company's core growth plans remain largely intact, although there may have been some minor delays. AGEL's strength lies in its robust business model, characterized by long-term PPAs with a 25-year fixed term. These agreements ensure a predictable cash flow stream, mitigating




external factors," the brokerage further added."With 2,848 MW of renewable capacity being added in FY24, the total operational renewable generation capacity has increased to 10,934 MW (largest in India). Looking ahead, AGEL's ambitious plans to further scale up its capacity to 20 GW by FY26 and an even more substantial 45 GW (out of which Khavda will contribute 30GW) by 2030 demonstrate their confidence in capturing a significant share of the renewable energy market. This signifies a projected CAGR of 28% in AGEL's capacity expansion over FY23-FY30," Ventura Securities in a note."We expect revenues to grow at a CAGR of 26.5% INR 1,9950 cr, EBITDA is expected to grow at CAGR 38.9% to INR 1, 8358 cr with 92% margins (+2870 bps) by FY27, while net earnings are expected to grow from INR to INR 4,262 cr (CAGR of 44.8%) with 17.8% margins (+610bps). We initiate coverage on AGEL with a BUY for a price target of 2830(69.9x FY27 P/E) representing an upside of 49.7% from the CMP of INR 1890 over the next 24 months. While the current valuations may seem demanding, the high growth earnings trajectory should ensure that the valuations sustain. Key risks to our thesis:- Sharp slowdown in the global economy," the brokerage stated.

ACC Share Price Target

"As of Dec-2023, company's cement capacity stands at 38.6 mtpa after the recent expansion at Amethi (1 mtpa cement grinding) and acquisition of balance 55% (1.54 mtpa) in Asian Concretes. Further, with expansion of 4 mtpa (1.6 mtpa at Sindri, Jharkhand, 2.4 mtpa at Salai Banwa, UP), company's capacity to reach 42.6 mtpa by FY26E. We believe that, company's volumes to grow at ~10% CAGR over FY23-26E to 40.8 mtpa by FY26E, led by ramp-up of recent capacity additions, upcoming expansions and pick-up in demand along with synergy benefits from parent company's units. Moreover, commencement of 3.3 mtpa clinker at Amethi would further help in cement production growth," said ICICI Direct Research in a note on 4th April."We expect ACC to benefit substantially in terms of margins expansion, led by focus on operational efficiencies led by increasing waste heat recovery power share to 25% by FY25E from 9% at present, benign fuel prices and positive operating leverage (led by healthy volume growth). We also believe that, the potential synergy benefits from parent's other units (master supply agreement) & businesses (ports & logistics) would further help in improving its efficiencies in terms of raw material, power & fuel and freight cost. Moreover, we believe that company's cement realisation would also rise in the coming periods led by pick-up in demand, increasing industry consolidation and increasing share of premium products. Thus, going ahead, we estimate EBITDA/ton to improve to Rs 950/ton by FY26E (from Rs 498/ton in FY23 and Rs 840/ton in 9MFY24)," ICICI Direct said."We believe that ACC is strongly positioned led by strong parentage, focus on operational efficiencies, healthy volume growth & strong balance sheet with net-cash position. We expect revenue to grow at ~9% CAGR over FY23-26E to Rs 22,879 crore in FY26E. However, EBITDA & PAT are expected to grow at ~44% & ~73% CAGR over the same period to Rs 3880 crore & Rs 2446 crore respectively in FY26E, led by considerable margin expansion. Valuation at 11.2x EV/EBITDA on FY26E basis (EV/ton of $123/ton) looks attractive considering the multiple tailwinds. We recommend BUY on ACC with target price of Rs 3225 per share (based on 14x FY26E EV/EBITDA)," ICICI Direct Research stated.

Disclaimer

The recommendations made above are by market analysts and are not advised by either the author, nor Greynium Information Technologies. The author, nor the brokerage firm nor Greynium would be liable for any losses caused as a result of decisions based on this write-up. Goodreturns.in advises users to consult with certified experts before making any investment decision.

# India, Pakistan attempted to 'interfere' in Canada's polls, alleges Canadian spy agency

The Canadian spy agency has alleged that India and Pakistan had tried to "interfere" in Canada's federal elections in the 2019 and 2021 general elections, reported a media report on Friday.An unclassified summary by the Canadian Security Intelligence Service (CSIS) alleging the interference was tabled as part of the Federal Commission of Inquiry examining possible meddling by China, India, Russia and others in the 2019 and 2021 elections.The Indian government has strongly rejected as "baseless" allegations of its interference in Canadian elections and asserted that the core issue has been Ottawa's meddling in New Delhi's internal affairs."We have seen media reports about the Canadian commission enquiring into ...We strongly reject all such baseless allegations of Indian interference in Canadian elections," external affairs ministry spokesperson Randhir Jaiswal said in New Delhi in February.During a press briefing in February, Jaiswal said, "We have seen media reports about the Canadian commission enquiring into ...We strongly reject all such baseless allegations of Indian interference in Canadian elections.""It is not the government of India's policy to interfere in the democratic processes of other countries. In fact, quite on the reverse, it is Canada which has been interfering in our internal affairs," he added.

**What did the CSIS report say?**

A document by the Canadian Se-



curity Intelligence Service that the Federal Commission of Inquiry is examining the possible interference of foreign nations like India, Pakistan, China and Russia in the country's elections in 2019 and 2021.In 2021, the government of India had "intent to interfere and likely conducted clandestine activities," including using an Indian government proxy agent in Canada, the CSIS alleged in the documents.The Canadian spy agency further alleged that the Indian government in 2021 ran foreign interference activities that "were centred on a small number of electoral districts."The Indian government targeted those ridings because there was a perception by India that "a portion of Indo-Canadian voters were sympathetic to the Khalistani movement or pro-Pakistan political stances," the CSIS document said.The CSIS has amassed "a body of intelligence" that indicates a government of India "proxy agent may have

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# నాని లైనప్ డబుల్ హ్యాట్రిక్ పై గురి!

నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుసగా విజయాలు ఖాతాలో చేరుతున్నాయి. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ సక్సెస్ లు అందుకున్నాడు. ఈ సినిమా రిలీజ్ కి ముందే తదుపరి ప్రాజెక్ట్ లు లైన్ లో పెట్టాడు. ప్రస్తుతం హిట్ ప్రాంచైజీ నుంచి హిట్ -3లో నటిస్తున్నాడు. అలాగే శ్రీకాంత్ ఓదెలతో రెండవ ప్రాజెక్ట్ గా మరో చిత్రాన్ని పట్టాలెక్కించాడు.రెండు సినిమాలపై భారీ అంచనాలున్నాయి. శైలేష్ కొలను హిట్ ప్రాంచైజీతో క్రైమ్ ఇన్వస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాల్లో తానో బ్రాండ్ అని నిరూపించాడు. అందుకే హిట్ 3 లో నేరుగా నాని హీరో అయ్యాడు. అంత వరకూ ఆ ప్రాంచైజీకి నాని నిర్మాతగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఈసారి శైలేష్ ఎలాంటి ఆసక్తికర కథ, కథనాలతో వస్తాడు? అన్న దానిపై అభిమానుల్లో సస్పెన్స్ కొనసాగుతుంది.అటు శ్రీకాంత్ సెకెండ్ ప్రాజెక్ట్ పై అంతకు మంచి ఆసక్తి గా కనిపిస్తుంది. తొలి సినిమా %-%దసరా%-%ని 70-80 కాలంలో వెళ్లి తెరకెక్కించాడు. ఇందులో నాని ని ఊర మాస్ పాత్రలో కి తీసుకెళ్లాడు. నాని కెరీర్ లో ఓ మైల్ స్టోన్ చిత్రంగా చేసాడు. ఈ నేపథ్యంలో రెండవ చిత్రం నేపథ్యం ఎలాంటిది? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే ఇది ఓ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ స్టోరీ అని లీకులందుతున్నాయి. ఇది ఓ ప్రత్యేక తెగకు చెందిన స్టోరీగా వినిపిస్తుంది.ఇందులో నాని దసరాని మించి మాస్ లుక్ లో కనిపిస్తాడని అంచనాలు తెరపైకి వస్తున్నాయి. కొంత వాస్తవ కథను తీసుకుని కల్పితాన్ని జోడించి తెరకెక్కిస్తోన్న చిత్రంగా వినిపిస్తోంది. ఈ కథ కోసం శ్రీకాంత్ ఏడాదిన్నర పాటు పనిచేసాడు. ఇంకే హీరో ఛాన్స్ తీసుకోకకుండా కేవలం నాని కోసమే వెయిట్ చేసి మరీ తెరకెక్కిస్తున్నాడు? అంటే కిక్కించే అంశాలు చాలా ఉంటాయనే అభిమానులు గెస్ చేస్తున్నారు. మొత్తానికి నాని లైనప్ చూస్తుంటే డబుల్ హ్యాట్రిక్ పై కన్నేసినట్లు కనిపిస్తుంది. ఈ రెండింటి షూటింగ్ ఆర్డర్ లో పడిన తర్వాత తదుపరి డైరెక్టర్ ఖరారయ్యే అవకాశం ఉంది.

# మిడిల్ క్లాస్ కష్టాలతో సుహాస్ సాంగ్ అదిరింది..!



యువ హీరోల్లో కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మెప్పు పొందుతున్న సుహాస్ ఒక సినిమా ఇలా వచ్చిందో లేదో అలా మరో సినిమాను రిలీజ్ కు సిద్ధం చేస్తున్నాడు. ఈసారి దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్ లో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మాతలుగా జనక అయితే గనక సినిమా చేశాడు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేసిన ఈ సినిమా అక్టోబర్ 12న రిలీజ్ ప్లాన్ చేశారు. దసరా కానుకగా రాబోతున్న ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ అన్ని ఆడియన్స్ ని ఇంప్రెస్ చేశాయి.లేటెస్ట్ గా ఈ సినిమా నుంచి మరో సాంగ్ రిలీజ్ చేశారు. ఏం పాపం చేశామో అంటూ మిడిల్ క్లాస్ ఎంప్లాయీ పడే తంటాలు చాలీచాలని జీతం తో అతని పడే బాధలను ఫన్నీగా చూపించారు. ఏం పాపం చేశామో అంటూ సాగిన ఈ పాటని కృష్ణ కాంత్ రాయగా రితేష్ జి ఆలపించారు. ఈ సినిమాకు విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ అందించారు. సెప్టెంబర్ లోనే రిలీజ్ చేయాలని అనుకున్న ఈ సినిమా అక్టోబర్ 12న రిలీజ్ చేస్తున్నారు.సుహాస్ సినిమా అంటే కచ్చితంగా అందులో సంథింగ్ స్పెషల్ ఉంటుందనిపించేలా చేసుకున్నాడు. కథ బాగుంటే చాలు ఎలాంటి ప్రయోగాలకైనా తను సిద్ధమే అన్నట్టుగా సుహాస్ సిద్ధంగా ఉన్నాడు. జనక అయితే గనక సినిమా కూడా నిరోద్ సంస్థ మీద కేస్ వేసే కథాంశంతో ఈ సినిమా వస్తుంది. సినిమా టీజర్ కి ఇప్పటికే మంచి లైక్స్ రాగా సినిమా కోసం కూడా ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు.కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మెప్పు పొందుతూ వస్తున్న సుహాస్ జనక అయితే గనక సినిమాతో కూడా మరో సక్సెస్ అందుకోవాలని చూస్తున్నాడు. బలగం సినిమాతో తమ మొదటి సినిమానే సెన్సేషనల్ హిట్ అందుకున్న హర్షిత్, హన్షిత రెడ్డి ఈ సినిమాతో కూడా మరో సక్సెస్ ని టార్గెట్ పెట్టుకున్నారు. జనక అయితే గనక పై చిత్ర యూనిట్ గట్టి నమ్మకంగా ఉన్నారు మరి అది ప్రేక్షకులపై ఎంత ఇంపాక్ట్ చూపిస్తుంది అన్నది చూడాలి. కథ కథనాలు నచ్చితే చాలు ఎలాంటి సినిమా అయినా సరే ఆడియన్స్ హిట్ చేస్తున్నారు. అయితే ఈ క్రమంలో సుహాస్ సినిమాలకు బజ్ బాగానే ఉంది కాబట్టి ఈ సినిమాకు ఆ హిట్ ఫ్యాక్టర్ రిపీట్ అవుతుందేమో చూడాలి.

# దెయ్యం పట్టినదానిలా మారా...సూసైడ్ అటెంప్ట్ చేసా!



బాలీవుడ్ నటి షామా సికిందర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు నెట్టింట హాట్ ఫోటోలతో సంచలనం రేపడం అమ్మడి ప్రత్యేకత. సినిమాలతో సంబంధం లేకుండా పాపులర్ అయిందంటే? తనలో ఆ క్వాలిటీనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. వాటిని చూసి అభిమానులు అంతే ఆస్వాదిస్తుంటారు. షామా బ్యూటీ గురించి నిత్యం నెట్టింట చర్చ జరుగుతూనే ఉంటుంది.ఇదంతా రోజు ఉండే డిస్కషనే. కానీ షామా వ్యక్తిగత జీవితంలోకి వెళ్తే ఆమె ఎంతగా మానసిక క్షోభ అనుభవిస్తుందన్నది తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. షామా సికిందర్ ఓ జన్యుపరమైన జబ్బుతో 15 ఏళ్ల క్రితం బాధ పడినట్లు తెలిపింది. బైపోలార్ డిజార్డ్ ఉందిట. ఇది వాళ్ల నాయనమ్మ నుంచి వచ్చిన జబ్బుగా తెలిపింది. వింతగా ప్రవర్తించేదట. ఒక్కోసారి చేష్టలు చూసి దెయ్యం పట్టిన దానిలో ప్రవర్తించేదాన్ని అని తెలిపింది.కానీ ఈ జనరేషన్ లో పుట్టినది కావడంతో కొన్ని రకాల విమర్శల నుంచి తప్పించుకోగలిగానంది. అయితే ఒకానొక దశలో తీవ్ర మానసిక ఒత్తిడితో సూసైడ్ చేసుకోవాలనుకుందిట. నిద్ర మాత్రలు మిగిందిట. అనం తరం తన బ్యాక్ వివరాలు సోదరుడికి పంపడంతో అతడు భయపడి అదే ఇంట్లో ఉన్న అమ్మకు కబురు పంపడంతో తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది.వెంటనే తన తల్లి గదిలోకి వచ్చి నిద్రలేపే ప్రయత్నం చేసారు. ఆ తర్వాత హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లడం...సకాలంలో వైద్యం అందడంతో బ్రతికి బట్ట కట్టినట్లు తెలిపింది. అప్పటి నుంచి మూడేళ్ల పాటు ఇంటికే పరిమితం అయిందట. అప్పుడప్పుడు ఇంట్లో కూర్చుని ఏడవడం.. మానసక కృంగుబాటుకు గురవ్వడంతో అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వడంతో తేరుకున్నట్లు తెలిపింది.

# ప్రేమ వ్యవహారంపై శ్రీలీల స్పందన



రాఘవేంద్ర రావు పెళ్లి సందడి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న ఈ అమ్మడు హీరోయిన్ గా కన్నడంలో మొదట ఎంట్రీ ఇచ్చినా టాలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసింది. ప్రస్తుతం తెలుగు లో బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తోంది. ఈ ఏడాది మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాలో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చిన శ్రీలీల ప్రస్తుతం పవన్ తో కలిసి ఉస్తాద్ భగత్ సింగ్, నితిన్ తో కలిసి రాబిన్ హుడ్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇతర భాషల్లోనూ ఈ అమ్మడి సినిమాల షూటింగ్ జరుగుతున్నాయి. తాజాగా ఒక చిట్ చాట్ లో శ్రీలీల ప్రేమ, పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది.శ్రీలీల ప్రేమలో ఉందని, తన సన్నిహితుడితో రిలేషన్ లో ఉందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె మీడియాలో వస్తున్న పుకార్లపై స్పందించింది. తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న వార్తలు అన్నీ పుకార్లే అంటూ కొట్టి పారేసింది. ప్రస్తుతం తన దృష్టి మొత్తం చదువు, సినిమాలపైనే ఉందని చెప్పుకొచ్చింది. చదువు మధ్యలో ఉన్నప్పుడు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టాను. కనుక ఇప్పుడు చదువు పూర్తి చేయాలని అనుకుంటున్నాను. త్వరలోనే తన చదువు పూర్తి చేయనున్నట్లు ఆమె పేర్కొంది. సినిమాల్లో ఎన్ని ఆఫర్లు వచ్చినా చదువు ను మాత్రం అశ్రద్ధ చేయకుండా చదువుతూనే ఉన్నట్లు చెప్పుకొచ్చింది.చదువు, నటన పై తప్ప ప్రస్తుతం తనకు మరే ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. అసలు నాకు ఖాళీ సమయం అనేది లేదు అంది. గత కొన్నాళ్లుగా నా పర్సనల్ లైఫ్ గురించిన శ్రద్ధ పెట్టలేదు. కేవలం సినిమాల్లో నటించడం, చదువుకోవడం వరకే నేను చేస్తున్నాను. తప్పకుండా ముందు ముందు మళ్లీ నా పర్సనల్ లైఫ్ కోసం సమయం కేటాయించుకుంటాను. నా జీవితంలో కొన్ని విషయాలకు చాలా ప్రాముఖ్యత ఇస్తాను అందులో ప్రేమ, పెళ్లి ఉంటాయి. కానీ ఇప్పుడు వాటికి సమయం లేదు అంటూ శ్రీలీల తన గురించి మీడియాలో వస్తున్న పుకార్లకు క్లారిటీ ఇచ్చింది.గత ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన శ్రీలీల ఒకానొక సమయంలో అయిదు ఆరు సినిమాల్లో నటించింది. కానీ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సినిమాలు చేస్తోంది. భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని భావించిన గుంటూరు కారం సినిమా నిరాశపరచడంతో ఆమె సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ధమాకా హిట్ నేపథ్యంలో మరోసారి రవితేజ తో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు శ్రీలీల రెడీ అయింది. ఇటీవలే సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. షూటింగ్ ప్రారంభం అవ్వాల్సి ఉన్నా రవితేజ కు ప్రమాదం జరగడంతో ఆలస్యం అయ్యేలా ఉంది. శ్రీలీల మళ్లీ టాలీవుడ్ లో వరుస విజయాలు సొంతం చేసుకుని బిజీ అవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# రాజా సాబ్‌పై అవన్నీ పుకార్లేనన్న టీమ్



కల్కి 2989 ఏడి రూపంలో భారీ బ్లాక్‌బస్టర్‌ని సాధించాడు ప్రభాస్. ఈ సినిమా 1000 కోట్లుపైగా వసూలు చేసింది. ఈ సంవత్సరంలో అతిపెద్ద హిట్ చిత్రం ఇది. పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ తదుపరి రొమాంటిక్ హారర్ కామెడీ రాజా సాబ్‌లో కనిపించనున్నారు. మారుతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ సినిమా గురించి చాలా పుకార్లు ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నాయి.రాజా సాబ్ ఆడియో హక్కులు తక్కువ ధరకు అమ్ముడయ్యాయని ఇంతకుముందు ఒక గాసిప్ వైరల్ అయింది. అయితే ఈ నిరాధార ఊహాగానాలను టీమ్ తోసిపుచ్చింది. ఇప్పుడు ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్టు సోషల్ మీడియాలో మరో గాసిప్ వైరల్ అవుతోంది. అయితే ఈ పుకారు కూడా నిజం కాదు. టీమ్ ఇప్పట్లో టీజర్‌ను ఆవిష్కరించే ఆలోచనలో లేదు. ఈ చిత్రం ఏప్రిల్ 2025లో పెద్ద స్క్రీన్‌లలోకి విడుదలవుతుంది. విడుదల సమయానికి దగ్గరగా మాత్రమే ప్రచార కంటెంట్ ని విడుదల చేస్తారని సమాచారం.సినిమాను దిగజార్చేందుకు రూమర్‌లు క్రియేట్ చేస్తున్నారని, తప్పుడు వార్తలను నమ్మవద్దని అభిమానులను మేకర్స్ అభ్యర్థించారు. ఎలాంటి ప్రకటన అయినా ప్రొడక్షన్ హౌస్ నుండి నేరుగా వస్తుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రాజా సాబ్‌ను నిర్మిస్తోంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు.

# ఒకే ఏడాదిలో 1000ం పరుగులు.. రోహిత్ శర్మ అరుదైన ఘనత



భారత కెప్టెన్ రోహిత్ శర్మ బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి మొత్తం 11 పరుగులే చేశాడు. అయినా తన ఖాతాలో ఓ అరుదైన ఘనతను వేసుకున్నాడు.ఈ ఏడాది 1000 పరు గులు సాధించాడు. 2024 క్యాలెండర్ ఇయర్‌లో మూడు ఫార్మాట్ల లోనూ కలిపి రోహిత్ 27 మ్యాచుల్లో 1,001 పరుగులు చేశాడు. ఇందులో మూడు వన్డేల్లో 157 పరుగులు, 11 టీ20ల్లో 378 పరుగులు, ఏడు టెస్టుల్లో 466 పరుగులు ఉన్నాయి. ఈ క్రమంలో అత్యధిక వయసు కెప్టెన్‌గా ఉంటూ క్యాలెండర్ సంవత్సరంలో వెయ్యికిపైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ వయసు 37 ఏళ్ల 144 రోజులు.

అందులో ఐదో స్థానం..

ఓవరాల్‌గా ఒకే సంవత్సరంలో 1000ం పరుగులు చేసిన జాబితాలో రోహిత్ ఐదో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక బ్యాటర్ పాథున్ నిస్సాంక (24 మ్యాచుల్లో 1,164) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. కుశా మెండిస్ (33 మ్యాచుల్లో 1,161), యశస్వి జైస్వాల్ (1,099), కమిందు మెండిస్ 1,028) తర్వాత ఉన్నారు. భారత యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ కూడా మరో అరుదైన ఘనత సాధించాడు. పది టెస్టుల్లోనే 1000కిపైగా పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం అతడు 10 టెస్టుల్లో 1,094 రన్స్ చేశాడు.

# రిషభ్ పంత్ ఎటాకింగ్ బ్యాటర్.. నాకంటే దూకుడెక్కువ: ఆసీస్ మాజీ కెప్టెన్



దాదాపు 20 నెలల తర్వాత టెస్టుల్లోకి అడుగుపెట్టిన రిషభ్ పంత్ బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో మెరుగైన ప్రదర్శన చేశాడు. అతను తనదైన శైలిలో దూకుడుగా ఆడటం విశేషం.టెస్టుల్లో సాధారణంగా నెమ్మదిగా ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంటారు. కానీ, పంత్ మాత్రం మిగతా ఫార్మాట్లతో పోలిస్తే టెస్టుల్లోనే వేగంగా పరుగులు రాబడతాడు. ఈ క్రమంలో పంత్‌పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ప్రశంసల వర్షం కురిపించాడు. తనకంటే మరింత దూకుడుగా రిషభ్ ఆడేస్తాడంటూ కితాబిచ్చాడు. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా గడ్డపై సెంచరీలు కూడా చేసినట్లు గుర్తు చేశాడు."టెస్టుల్లో ఇప్పుడున్న క్రికెటర్లలో రిషభ్ పంత్ కంటే దూకుడుగా ఆడే ఆటగాడే లేడు. చాలా వేగంగా ఆడేందుకు ప్రయత్నిస్తాడు. గతంలో నేను కూడా నిర్భయంగా ఆడేవాడిని. ఇప్పుడు రిషభ్‌లో ఆ లక్షణం ఉంది. నేనైనా అప్పుడప్పుడు నా దూకుడుకు బ్రేక్ వేసేవాడిని. పంత్ మాత్రం ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచేస్తాడు. అతడు మ్యాచ్‌లో ఉన్నాడంటే.. అభిమానులు చెల్లించే టికెట్ సొమ్ముకు పూర్తిగా న్యాయం జరిగినట్లే. నేను కూడా పంత్ ఆటను ప్రత్యక్షంగా చూసేందుకు సంతోషంగా ఎంతైనా చెల్లిస్తా. మ్యాచ్‌ను గెలిపించడంలో, క్లిష్ట పరిస్థితుల నుంచి జట్టును గట్టెక్కించడంలో ముందుంటాడు. మైదానంలోనూ చాలా సరదాగా ఉండే క్రికెటర్" అని గిల్‌క్రిస్ట్ తెలిపాడు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీ సాధించాడు. మరో బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా అర్ధశతకం నమోదు చేశాడు.

# అరే భాయ్ లెగ్‌సైడ్ ఫీల్డర్ లేడు.. ఇటువైపు ఒకరిని పెట్టు



భారత్ - బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టులో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. మూడో రోజు తొలి సెషన్‌లో బంగ్లా బౌలర్లపై టీమ్‌ఇండియా బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు.అయితే, రిషభ్ పంత్ కాసేపు బంగ్లా జట్టు ప్లేయర్‌గా మారిపోయాడు. తాను బ్యాటింగ్ చేస్తున్నానని మరిచిపోయాడో.. లేకపోతే సరదాగా బంగ్లా కెప్టెన్‌ను ఆట పట్టించాలని చూశాడో కానీ ఆ వీడియో మాత్రం నెట్టింట వైరల్‌గా మారిపోయింది. ఇంతకీ అసలేం జరిగిందంటే?మూడో రోజు ఆటను బంగ్లాదేశ్ స్పిన్నర్‌తో ప్రారంభించింది. మెహిదీ ఇవాళ మొదటి ఓవర్ వేశాడు. ఆ తర్వాత కెప్టెన్ షాంటో పేసర్లను రంగంలోకి దింపాడు. అయితే, రిషభ్‌పంత్ - శుభ్‌మన్ గిల్ జోడీ ఏమాత్రం వెనకడుగు వేయకుండా దూకుడుగా పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో వీరిద్దరి బ్యాటింగ్ జోరును అడ్డుకొనేందుకు ఫీల్డింగ్ సెటప్ ఎలా చేయాలో షాంటోకి దిక్కుతోచలేదు. బంగ్లా కెప్టెన్‌కు సాయం చేద్దామని అనుకున్నాడేమో పంత్.. 'అరే భాయ్ లెగ్‌సైడ్ ఒక ఫీల్డర్ తక్కువయ్యాడు. ఇటువైపు ఒకరిని ఉంచు' అని షాంటోతో అన్న మాటలు స్టంప్స్ మైక్‌లో రికార్డయ్యాయి. షాంటో కూడా పంత్ సూచించినట్లు మిడ్‌వికెట్ ప్లేస్‌లో ఓ ఫీల్డర్‌ను ఉంచడం గమనార్హం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com